తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం

సంపుటి :02, సంచిక : 300 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం ఫిబ్రవరి 07, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur






## స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా...

- బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి
- సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పుకోండి
- సిఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు. కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. వివరాలు 2లో

## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

- ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం
- డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)** యూజీసీ ముసాయిదా విద్యా పరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముం దుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన



నూతన ముసాయిదా వివరాలు 2లో

## తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్

- వివరాలు వెల్లడించిన ఉన్నత విద్యామండలి

**హైదరాబాద్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)** తెలంగాణలో పీఈ సెట్, ఎడ్ సెట్ షెడ్యూల్‌ను ఉన్నత విద్యా మండలి ప్రకటించింది. మార్చి 12న పీఈ సెట్ నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మార్చి 15 నుంచి మే 24 వరకు దరఖాస్తులు



స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 30 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకొనేందుకు అవకాశం కల్పించినట్లు ఉన్నత విద్యా మండలి తెలిపింది. జూన్ 11 నుంచి 14 వరకు తెలంగాణ పీఈ సెట్ పరీక్షలు జరగనున్నాయి. తెలంగాణ ఎడ్‌సెట్ నోటిఫికేషన్‌ను కాకతీయ వర్సిటీ విడుదల చేసింది. మార్చి 10న ఎడ్‌సెట్ నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. మార్చి 12 నుంచి మే 13 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు వర్సిటీ ప్రకటనలో పేర్కొంది. జూన్ 1న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు జరగనున్నాయి.

## అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

- ఓట్ల కోసం జైభీమ్ నినాదాలు చేస్తోంది
- అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది
- రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌ను నిలదీసిన మోడీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్



పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. వివరాలు 2లో




## 12 నుంచి మినీ మేడారం జాతర

- 4 రోజులపాటు జాతర సంబురాలు
- పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్:** ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క వివరాలు 2లో

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్‌హెచ్ 365

**న్యూఢిల్లీ,06(తెలుగు - వెలుగు)** యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు



రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు వివరాలు 2లో



## తీన్మార్ మల్లన్నకు టిపిసిసి షోకాజ్ నోటీసులు

**హైదరాబాద్,06(తెలుగు - వెలుగు)**కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు టిపిసిసి క్రమశిక్షణ కమిటీ షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వరంగల్ సభలో చేసిన వ్యాఖ్యలు, కులగణన నివేదికపై చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలని కోరుతూ క్రమశిక్షణ కమిటీ తీన్మార్ మల్లన్నకు ఈ నోటీసులు ఇచ్చింది. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కులగణన నివేదిక ప్రతులను మల్లన్న దగ్ధం చేశారు. సర్వేలో 40 లక్షల మంది బిసిలను తగ్గించారని వివరాలు 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం..

**హైదరాబాద్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)**తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్‌రావుకు ఊరట లభించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఈనెల 12వ తేదీ వరకు రాధాకిషన్‌రావును అరెస్టు చేయవద్దని తెలంగాణ హైకోర్టు పోలీసులను ఆదేశించింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో నమోదైన ఫోన్ ట్యాపింగ్ కేసులో గురువారం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.తన ఫోన్ ట్యాప్ చేశారన్న చక్రధర్‌గౌడ్ ఫిర్యాదుతో రాధాకిషన్‌పై కేసు నమోదు అయ్యింది. దీంతో ఈ కేసును కొట్టివేయాలని రాధాకిషన్‌రావు.. గతంలో హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశాడు. తాజాగా ఈ కేసులో దాఖలైన పిటిషన్ పై విచారించిన కోర్టు.. రాధాకిషన్ రావును అరెస్టు చేయొద్దని చెప్పింది.



## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి



**హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు)** కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్ఇకొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకు న్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. వివరాలు 2లో

## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

(మొదటి పేజీ తరువాయి)

నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరస నలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణా నిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్శిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్శిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటి వరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి. ద

## తీన్మార్ మల్లన్నకు టిపిసిసి షోకాజ్ నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

మల్లన్న ఆరోపించారు. కులగణన నివేదికను వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. వరంగల్‌లో జరిగిన బిసి సభలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తీవ్ర పదజాలంతో రెడ్డి కులాన్ని దూషించడంపై పిసిసికి ఫిర్యాదులు అందాయి.రెడ్డి కులాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన అతనిపై చర్యలు తీసుకోవాలని పలువురు పార్టీ శ్రేణులు కోరారు. టిపిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే మల్లన్నను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని రెడ్డి కులస్థులు డిమాండ్ చేశారు. రెడ్డి కులానికి బహిరంగ క్షమాపణ చెప్పి మల్లన్న తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆ సంఘం ప్రతినిధులు హెచ్చరించారు. వీటిపై వివరణ కోరుతూ టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి.చిన్నారెడ్డి మలన్నకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

## నకిలీ ఐడి కార్డుతో సచివాలయ ప్రవేశానికి యత్నం

### - అడ్డుకుని అరెస్ట్ చేసిన భద్రతా సిబ్బంది

**హైదరాబాద్, 06(తెలుగు - వెలుగు)** తెలంగాణ సచివాలయంలోకి నకిలీ తహసీల్దార్ వెళ్లేందుకు ప్రయత్నించిన ఘటన కలకలం రేపింది. తిప్పర్తి తహసీల్దార్ అని చెప్పి అంజయ్య అనే వ్యక్తి నకిలీ ఐడీ కార్డుతో సచివాలయంలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. భద్రతా సిబ్బందికి అనుమానం వచ్చి అడ్డుకున్నారు. తిప్పర్తి ఎంఆర్‌వో కార్యాలయానికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడంతో అంజయ్య నకిలీ తహసీల్దార్ అని తేలింది. ఎస్‌టీఎఫ్ ఎస్పై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సైఫాబాద్ పోలీసులు అంజయ్యను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అంజయ్య వచ్చిన వాహనంపై కూడా తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అని స్టిక్కర్ ఉండటంతో పోలీసులు కంగుతిన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలతో ఆకర్శితులవుతున్నారు

### • కాంగ్రెస్‌లో చేరిన ఆదిలాబాద్ నేతలకు సీతక్క ఆహ్వానం

**హైదరాబాద్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)**తెలంగాణ రాజకీయాలు క్రమంగా వేడెక్కుతున్నాయి. బిసి కులగణనపై బిఆర్‌ఎస్ విమర్శలను అధికార పార్టీ నేతలు తిప్పికొడుతున్నారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క తాజాగా బీఆర్‌ఎస్ పార్టీ విమర్శలు చేయడం అనవసరమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు ఆకర్షితులై, పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గాంధీ భవన్లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 'సంక్షేమ కార్యక్రమాలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ వంటి అంశాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారాయన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ముందుకు వస్తున్నారని ఆమె తెలిపారు. దీంతోపాటు ఉచిత బస్ సేవ, రేషన్ కార్డు, కులగణన, ఎస్సీ వర్గీకరణ సహా అనేక కార్యక్రమాలు చేపట్టినందుకు బీఆర్‌ఎస్ పార్టీ ప్రతి దానికి ఉల్టా ప్రచారం చేస్తోందని సీతక్క విమర్శించారు. కానీ మన రాష్ట్రంలో కులగణన చేసి, దాని ఫలితాలను ప్రజలకు చూపించాం. బీఆర్‌ఎస్ చేయని పనులు మేము చేసినందున, వారు మాపై విమర్శలు చేయడం అనవసరమని వ్యాఖ్యానించారు. ఇంటి ఇంటికి తిరిగి సిబ్బంది పకడ్బందీగా సర్వే చేశారు. కొన్ని అంశా లు తక్కువగా ఉన్నాయని బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీ కామెంట్స్ చేస్తున్నాయి. కానీ బీఆర్‌ఎస్ పార్టీ గతంలో సర్వే చేసి వివరాలు పూర్తిగా బయట పెట్టలేదని మంత్రి అన్నారు. ప్రజల సంక్షేమం కోసం మేము చేస్తున్న పనులు, కార్యక్రమాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటున్నాయి.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా...

(మొదటి పేజీ తరువాయి)

గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్డిలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్లు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్‌ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు.కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు..మేం స్కిల్ డెవలప్‌మెంట్‌తో వెనుకబడి వర్గాల జీవితాలను మెరుగుపరిచే ప్రయత్నం చేస్తున్నాం.. విశ్వకర్మ యోజనతో చేతివృత్తులవారి అభివృద్ధికి చర్యలు తీసుకున్నాం అన్నారు మోడీ.. కాంగ్రెస్ పాలనలో నిర్లక్ష్యం చేసిన పేదలను మేం గౌరవిస్తున్నాం.. పేదల అభివృద్ధే మా ప్రథమ ప్రాధాన్యం అని స్పష్టం చేశారు.. కేవలం అర్హులకే లబ్ది చేకూరేలా పథకాలను రూపొందించి అమలు చేస్తున్నాం.. పదేళ్లలో సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్ మార్పును గమనిస్తున్నాం.. ఎస్సీ, ఎస్టీలను బలోపేతం చేస్తున్నాం.. ఓబీసీలకు కాంగ్రెస్ రిజర్వేషన్లు ఇవ్వలేదు.. మేం వచ్చాక ఓబీసీల డిమాండ్‌ను నెరవేర్చాం.. దేశంలో దివ్యాంగుల గురించి మిషన్ మోడ్‌లో పనిచేస్తున్నాం.. దివ్యాంగుల కోసం ఎన్నో రకాల పథకాలు చేపట్టాం.. ట్రాన్స్‌జండర్స్ గౌరవంతో బతికేలా చర్యలు తీసుకున్నాం అని ప్రధాని మోడీ వెల్లడించారు.

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు.కెటిఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్‌ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు.సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు. నిబంధనలను సవరించాలని మంత్రిని కోరామన్నారు. ఇలా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని చెప్పామన్నారు. అలాగే, జాతీయ రహదారి 365బీని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామన్నారు. ఇక పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడాల్సిందేనన్నారు. అనర్హత వేటు పిటిషన్లపై న్యాయవాదులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు.

## 12 నుంచి మినీ మేడారం జాతర

(మొదటి పేజీ తరువాయి)

సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు. ఇప్పటి నుంచి మినీ జాతర ముగిసే వరకు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. పూజలతో పాటు రాత్రివేళల్లో డోలీలతో కొలుపును నిర్వహిస్తారు. అదే విధంగా కొండాయిలో గోవిందరాజులు, నాగులమ్మ జాతరను పురస్కరించుకుని మండమెలిగె పండుగను నిర్వహించారు. అలాగే పూనుగొండ్లలోని పగిడిద్దరాజు ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడారంలోని మినీ మేడారం జాతరకు రూ.32 కోట్లతో ఏర్పాట్లు చేస్తోంది. నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతరకు దాదాపు 20 లక్షల మందికి పైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులను కూడా మోహరించనున్నారు.

## చాపకింద నీరులా డ్రగ్స్ అమ్మకాలు

### • మాదాపూర్‌లో డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

**హైదరాబాద్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు)** హైదరాబాద్ మహానగరంలో డ్రగ్స్ విక్రయం చాప కింద నీరులా విస్తరిస్తోంది. పోలీసులు సైతం ముమ్మర తనిఖీలు నిర్వహించానా.. ఈ డ్రగ్స్ విక్రయం మాత్రం ఆగడం లేదు. ప్రభుత్వం సైతం డ్రగ్స్ అంశంలో కఠిన వైఖరి అవలంబిస్తోంది. కానీ డ్రగ్స్ విక్రయాలు మాత్రం ఆగడం లేదు. మాదాపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులే లక్ష్యంగా చేసుకుని డ్రగ్స్ విక్రయిస్తున్న వ్యక్తిని ఎస్‌ఓటీ పోలీసులు గురువారం అదుపులోకి తీసుకున్నారు. అతడి వద్ద నుంచి 11 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని మాదాపూర్ పోలీసులకు అప్పగించారు. మరోవైపు డ్రగ్ విక్రయిస్తున్న ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను అరెస్ట్ చేశామని టాస్క్ ఫోర్స్ డీసీపీ సుధీంద్ర బుధవారం హైదరాబాద్‌లో వెల్లడించిన విషయం విదితమే. హైదరాబాద్‌లో డ్రగ్స్ సరఫరా చేయడానికి డ్రగ్ పెడర్లు వచ్చినట్లు తమకు సమాచారం అందిందని చెప్పారు. ఈ నేపథ్యంలో లంగర్ హౌస్ పోలీసులతో కలిసి నార్కోటిక్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. దీంతో డ్రగ్స్ కేసులో ఆఫ్రికాకి చెందిన ముగ్గురు డ్రగ్స్ నిందితులను అరెస్ట్ చేశామని వివరించారు. 2009లో జాన్సన్ అలియాస్ జాన్.. బిజినెస్ వీసాపై ఇండియాకు వచ్చాడని.. అతడి వీసా గడువు 2013లో ముగిసిందని తెలిపారు.ఇండియా వచ్చిన అనంతరం అతడు డ్రగ్స్ సరఫరా చేస్తూ వస్తున్నాడని పేర్కొన్నారు. ఢిల్లీ నుండి బెంగళూరుకు బల్క్‌లో డ్రగ్స్ సప్లై చేసేవాడని చెప్పారు. నైజీరియన్స్‌తో పరిచయం చేసుకొని హైదరాబాద్, బెంగళూరుకు డ్రగ్స్ సప్లై చేస్తున్నాడని వివరించారు. వారి వద్ద నుంచి1300 గ్రాముల ఎండీఎంఏ, రూ. 1.60 కోట్లు డ్రగ్స్ సీజ్ చేశామన్నారు. అలాగే నిందితుడు ఒలివర్ అలియాస్ జాన్సన్‌ను కస్టడీలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇక రోమియో అనే పాత నేరస్తుడిని సైతం అరెస్ట్ చేశామన్నారు. వీసా గడువు ముగిసిన సెల్ వేస్టార్.. హైదరాబాద్‌లోనే ఉంటున్నారని డీసీపీ సుధీంద్ర వివరించారు.

## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

(మొదటి పేజీ తరువాయి)



బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళున్నాం. ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు.'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్‌ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్‌ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటిఆర్ ఢిల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శుక్రవారం,
07 ఫిబ్రవరి 2025







## సాయి రామ్ మందిరం 23వ వార్షికోత్సవం

**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా(అనపర్తి):** అనపర్తి శేషగిరిరావుపేట సాయి రామ్ మందిరం 23 వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పడాల కళ్యాణ్ రెడ్డి, చింతా ప్రకాష్ రెడ్డి,చినకార్ల సత్తి బాబు,మేకపాటి వెంకట రామారెడ్డి, రామకృష్ణారెడ్డి, టైలర్ సతీష్, శివా రెడ్డి, తిరపారెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## మెదక్ జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు మల్లేష్ గౌడ్‌కు సన్మానం..



**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 6:** మెదక్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షునిగా వోల్దాస్ మల్లేష్ గౌడ్ ను రాష్ట్ర నాయకత్వం నియమించగా జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్ద శంకరంపేట బిజెపి మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు బొకేలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం పేట మండల అధ్యక్షుడు కోణం విట్టల్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు ప్రజా సమస్యలపై పోరాడటానికి మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీని అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యేలా పని చేస్తామని అన్నారు.. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఓబీసీ సెల్ అధ్యక్షులు బండల శ్రావణ్.. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టకొండలో శానిటేషన్ చర్యలు



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం పుట్టకొండలో కార్యదర్శి గౌతమీ చంద్ర,సర్పంచ్ వల్లు వెంకట రమణ పర్యవేక్షణలో శానిటేషన్ చర్యలు చేపట్టారు. గురువారం గత వారా రోజులుగా చేపట్టిన శానిటేషన్ పనులు ఇవోఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి పరిశీలించారు.దోమల బెడద నివారణకు వివిధ రకాల రసాయన ద్రవాన్ని పిచికారి చేయించడం జరిగింది.తొలగించిన ఆరిన సిల్ట్ ఎప్పటికప్పుడు బయటికి తరలించి శుభ్రం చేయించి డ్రైనేజీలపై బ్లీచింగ్,ముగ్గు చల్లించారు. చేపట్టిన పనులన్నీ ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్లతో రికార్డింగ్ చేయించాలని కార్యదర్శి గౌతమి చంద్రను ఈఓఆర్డి ఎమ్ఎస్ఎన్ రెడ్డి ఆదేశించారు.

## ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి శ్రేణులు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి కూకట్పల్లి డివిజన్ పార్ట్ వన్ ఆస్బస్టాస్ కాలనీ పాపి రెడ్డి నగర్ స్వీట్ హౌస్ దగ్గర డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వానికి కేటాయించిన సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి కో కన్వీనర్ మణిభూషణం, కేశవులు, పర్వతాలు యాదవ్, భూపాల్ రెడ్డి, శ్రీలత, శ్రీకాంత్ యాదవ్, గోవర్ధన్ చారి, రాజు రెడ్డి, సంధ్య, మురళి, అరుణ, రవికుమార్ యాదవ్, కిరణ్, కిషోర్, సుధాకర్ కార్తీక్, వీరేష్, మహేందర్, రాజేష్, రాజయ్య, జితేందర్ రెడ్డి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# చెరువులలో గుర్రపు డెక్కను తొలగించండి...!

**● అధికారులకు గుండె విజ్ఞప్తి...**
**● మురుగు నీరు చేరడం తో చేపలు మృతి చెందుతున్నాయి...**
**● దోమలతో చావాల్సిందేనా జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోరా**
**● ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు దయానంద ముదిరాజ్ ఆగ్రహం....!**
**● వివిధ కాలనీలా మురుగు నీరు మక్త మహబూబ్ పేట చెరువులోకి చేరుతుంది...**







**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి శేరి లింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ పరిధిలో గల మక్త మహబూబ్పేట్ చెరువులలో విపరీతమైనటువంటి గుర్రపు డెక్క పేరుకుపోయిందని, దోమలు వృద్ధి చెంది దోమ కాటు వల్ల ప్రజలు ఆస్పత్రి పాలవుతున్నారని మియాపూర్ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు గుండె దయానంద్ ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మక్త మహబూబ్ పేట చెరువులో, మియాపూర్ పటేల్ చెరువులో మురుగు నీరు విపరీతంగా చేరి పోతుంది దానివల్ల చేపలను పెంచలేకపోతున్నామని మురుగునీరు వల్ల చేపలు చనిపోతున్నాయని మండిపడ్డారు. జిహెచ్ఎంసి అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. చెరువులలో చేరుతున్న మురుగునీరుని చెరువులోకి రాకుండా దారి మళ్లించాలని అధికారులకు మొరపెట్టుకున్నారు. గుర్రపు డెక్క తొలగించి దోమలు వృద్ధి చెందకుండా నివారణ చర్యలు చేపట్టాలని జిహెచ్ఎంసి అధికారులను కోరారు. ఈ మురుగు నీరు వల్ల గుర్రపు డెక్క వల్ల చేపలను పెంచలేకపోతున్నామని తమ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని కొంతమంది ముదిరాజ్ సంఘ నేతలు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తమ జీవనోపాధిని చేపలను పెంచుకొని జీవనం కొనసాగిస్తున్నామని చేపల మృతి చెందడం వల్ల వేరే పనులు కూడా చేయలేక తమ జీవనోపాధి లేక ఇబ్బందికరంగా మారిందని ముదిరాజులు కంటతడి పెట్టారు. దోమ కాటు వల్ల చాలామంది ఆస్పత్రుల పాలు అవుతున్నారని అయినప్పటికీ జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి అధికారులు చెరువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి అందులో పేరుకుపోయిన గుర్రపు డెక్కను తొలగించి మురుగు నీటిని దారి మళ్లించి చెరువులను కలుషితం కాకుండా వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని దయానంద ముదిరాజ్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఆలయాల పునరుద్ధరణకు నిధులు మంజూరు: ఎమ్మెల్యే నల్లమిల్లి



**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో(అనపర్తి):** అనపర్తి మండలం రామవరం శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయానికి రూ 1.52 కోట్లు, రంగంపేట ఉమా రామలింగేశ్వర స్వామి, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాలకు రూ.2.22 కోట్ల నిధులకు గాను తొలివిడతగా రూ. కోటి 50 లక్షలు,అదేవిధంగా వడిశలేరు భజన్నారాయణ స్వామి ఆలయానికి రూ.60 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు.గత ఆగస్టు నెలలో అనపర్తి నియోజకవర్గంలోని ఏడు ఆలయాల అభివృద్ధికి నిధులను మంజూరు చేయమని దేవాదాయ,ధర్మాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డిని కలిసి కోరడం జరిగిందని తదనుగుణంగా అధికారులకు ఆదేశాలు జారీ చేసి వాటిలో మూడు గ్రామాల ఆలయాల అభివృద్ధికి సర్వ శ్రేయోనిది నుండి నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు.మిగిలిన నాలుగు గ్రామాల ఆలయాలకు కూడా గ్రామస్తులు కంట్రిబ్యూషన్ సొమ్ము చెల్లించిన వెంటనే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నప్పటికీ నిధులు మంజూరు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్న సీఎం చంద్రబాబు,మూడు అలయాలకు నిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం నారాయణరెడ్డి, కమిషనర్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపుతున్నాని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

## ప్రభుత్వ మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం...

**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్:** మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం తిరుమలాపూర్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వ మోడల్ స్కూల్ అడ్మిషన్ల కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీలత తెలిపారు.. తరగతులు వారిగా 6వ తరగతి ప్రవేశానికి 100 సీట్లు.. 7వ తరగతి ఏడు సీట్లకు ఓసి జనరల్ 4, బీసీ బాలిక 1, బి సి బి జనరల్ 2...8 వ తరగతి 3 సీట్లకు ఓసి జనరల్ 2, బీసీ ఏ జనరల్ 1..9వ తరగతి 3 సీట్లకు ఓసి జనరల్ 2, ఎస్సీ జనరల్ 1.. పదవ తరగతి 2 సీట్లకు ఎస్టీ జనరల్ ఒకటి, ఓసీ జనరల్ ఒకటి ఖాళీల ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవలసిందిగా ప్రవేశ పరీక్ష ద్వారా ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉచిత పుస్తకాలు ఉచిత యూనిఫామ్ భోజన సదుపాయం కల్పిస్తామని ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 28/02/ 2025 వరకు సంబంధిత పత్రాలతో అప్లికేషన్ పెట్టుకోవాల్సిందిగా పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్ శ్రీలత తెలిపారు.. పరీక్ష తేదీ 13/04/2025 నిర్వహించబడుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు




## జిల్లా అనుబంధ విభాగాల నూతన అధ్యక్షులకు "సత్తి" సత్కారం



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి పంచాయతీ విభాగం జిల్లా అధ్యక్షులుగా పాలాటి నాగేశ్వరరావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు వల్లభశెట్టి రామ సతీష్, వీవర్స్ విభాగం జిల్లా అధ్యక్షులు పెనుగొండ శ్రీనివాసరావు, కల్చరల్ విభాగం జిల్లా అధ్యక్షులుగా కూసుమించి కృష్ణంరాజు నియమితులైన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి సత్కరించారు.గురువారం అనపర్తి వైసిపి కార్యాలయంలో నూతనంగా నియమితులైన నేతలను సత్కరించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో నమ్మకం ఉంచి ఇచ్చిన పార్టీ పదవులతో మరింత ఉత్సాహంగా పనిచేసి పార్టీ ప్రతిష్ట కోసం మరింత కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), అనపర్తి జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, రంగంపేట జడ్పిటిసి పేపకాయల రాంబాబు,వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ అడబాల వెంకటేశ్వరరావు, కొల్లాటి ఇజ్రాయిల్, రిమ్మలపూడి శ్రీదేవి వెంకటేశ్వరరావు, వేము చిరంజీవి,గొల్లపల్లి రవికుమార్,కొండేటి భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయమునకు విరాళం అందించిన దాత





**కొడిమ్యాల:ఫిబ్రవరి06(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న "శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి" దేవాలయమునకు కొడిమ్యాల వాస్తవ్యులు జిలకరి భూమయ్య -జయలక్ష్మీ,కుమారుడు - కోడలు శ్రవణ్ - హరిత,మనుమలు అదర్వ-విశ్వక్ ల కుటుంబం ఆలయానికి"శాశ్వత చందా దారులుగా" 25,116/-(ఇరువై అయిదు వేల నూట పదహారు)ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఆలయానికి ధన రూపేనా సహకరించిన దాతలకు అర్చకులు నాగరాజు రమేష్ తీర్ ప్రసాదములు అందజేసి స్వామివారి మంగళ శాసనములతో ఆశీర్వదించారు.ఆలయ నిర్మాణానికి,అభివృద్ధికి సహకరించిన దాతల కుటుంబానికి నిర్మాణ కమిటీ,భక్తులు,గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## జిల్లా స్థాయికి ఎంపిక అయిన జూనియర్ కాలేజీ విద్యార్థులు



**కొడిమ్యాల:ఫిబ్రవరి 06(తెలుగు వెలుగు):** భేటీ బచావో!భేటీ పడవో ! కార్యక్రమ%శీ%లో భాగంగా మండల స్థాయి అండర్ 18,క్రీడ పోటీలను జడ్పీహెచ్ఎస్ కొడిమ్యాల స్కూల్ మైదానంలో,బాలికల కబడ్డీ,ఖోఖో, వాలీబాల్ మరియు అథ్లెటిక్ పోటీలను నిర్వహించారు.ఈ క్రీడ పోటీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల కొడిమ్యాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను చూపించి జిల్లా స్థాయికి ఎంపిక అయ్యారు.వీరిలో కబడ్డీలో 1.జి.రిషిక (సీఈసీ) గ్రూపు,2.యమ్.నిఖిత(హెచ్ ఈ సి)3.టీ. తేజస్విని (బైపీసీ) అదేవిధంగా ఖో ఖో లో ఆర్.నందిని.(ఎంపీసీ) అలాగే అథ్లెటిక్ లో షాట్ పుట్ లో రిషిక రెండవ స్థానంలో నిలిచింది.జిల్లా స్థాయికి ఎంపిక కబడిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కె.వేణు ప్రత్యేకించి అభినందించి,రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో మా కాలేజికి మంచి గుర్తింపు ఉంది అని తెలిపారు.ఇన్చార్జి పి.డి మరియు అధ్యాపకులు బండ్ల భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులను రాష్ట్ర స్థాయికి సెలక్ట్ అయ్యేవిధంగా అన్ని క్రీడలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.జిల్లా స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులను అధ్యాపకులు,విద్యార్థులు అభినందించడం జరిగింది.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



## కార్యకర్తలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి..





**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట:** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని కొల్లపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ శంకరయ్య మాజీ ఉపసర్పంచ్ రోమాల మాణిక్యం ఆరోగ్య పరిస్థితి బాగోలేనందున గురువారం మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారి స్వగృహాలకు వెళ్లి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని పరామర్శించారు.. మాజీ ఎంపీపీ జంగం శ్రీనివాస్.. భూత్కూరి సుభాష్.. ప్రభాకర్.. సంగమేశ్వర్.. ఆగమయ్య.. గురుచరణ్ తదితరులు ఉన్నారు.

## టియుడబ్ల్యుజే మహాసభలను విజయవంతం చేయాలి




**కొడిమ్యాల:ఫిబ్రవరి06(తెలుగు వెలుగు):** కొడిమ్యాల మండల కేంద్రంలోని ఫంక్షన్ హాల్లో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బుర్ర రమేష్,జిల్లా ఉపాధ్యక్షుడు గంగాధర్ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఈనెల 9వ తేదిన వేములవాడ(రాజన్న సిరిసిల్ల జిల్లా)లో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగుల రామ్ గోపాల్,జిల్లా అధ్యక్షుడు షికారి రామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వాటిని పరిష్కరించుకునే దిశగా పయనిద్దామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నరేష్, గౌరవాధ్యక్షుడు సతీష్ రావు, సభ్యులు రఫిక్,మహిపాల్, చంద్రశేఖర్,కృష్ణలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఎస్సీ వర్గాల ప్రతినిధులు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా ఆమోదించినందుకు తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రీతం కాంగ్రెస్ పార్టీ వివేకానంద నగర్ డివిజన్ అధ్యక్షులు భాషిపాక యాదగిరి తదితరులు పూల బొకే అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం అందించాలి: బి.ఆర్.ఎస్ నేత ఎర్రబెల్లి సతీష్ రావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శేర్లింగంపల్లి బిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు పేర్కొన్నారు. శేర్లింగంపల్లి పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్లో గల వార్డు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజల వివరాలను ఎర్రబెల్లి సతీష్ రావు అధికారుల నుండి అడిగి తెలుసుకున్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో కూలీ పనిచేసుకునే పేద ప్రజలు అధిక సంఖ్యలో ఉన్నారని దరఖాస్తు చేసుకున్న అర్హులైన పేదవారికి ఇందిర మైళ్ళు అందేలా చూడాలని అభ్యర్థించారు.



# 10న జిల్లాలో నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: కలెక్టర్ క్రాంతి వల్లూరు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గురువారం ఐసీసీ లోని మినీ సమావేశ మందిరంలో ఈ నెల 10 తేదీ న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం -2025 , పై జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీ వంద శాతం పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు . ఈ సందర్భముగా కల్లెక్టర్ మాట్లాడారు .జిల్లాలో 4,05,207 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలనే లక్ష్యంగా అధికారులు కార్యాచరణ రూపొందించాలని అన్నారు . ఫిబ్రవరి 10న కార్యక్రమ ప్రారంభం అయ్యే ఈ కార్యక్రమం లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు , సంక్షేమ హాస్టళ్లలో డివార్మింగ్ ట్యాబ్లెట్ (Albendazole) పంపిణీ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు1-19 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ వేయాలని సూచించారు . నేషనల్ డి-వార్మింగ్ డే ను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి




గృహాలు, గురుకుల పాఠశాలలు అన్నింటిలో నూ ఒక నూడల్ అధికారిని (Nodal Officer) నియమించాలని సూచించారు. తెల్లాపూర్ , అమీనాపూర్ , జి హెచ్ ఏం సి లాంటి అర్బన్ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య క్యాంపులు ఏర్పాటు చేయడం ద్వారా టాబ్లెట్ అందని పిల్లలందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వలసదారుల పిల్లలు, అనాథ పిల్లలు ఉన్న ప్రాంతాలు, శిబిరాలు, తక్కువ పారిశుద్ధ్య పరిస్థితుల్లో జీవించే సమూహాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ఫిబ్రవరి 10న ప్రారంభమైన డీ-వార్మింగ్ కార్యక్రమం పూర్తయిన తర్వాత, చివరి విడత ఫాలో-అప్‌గా ఫిబ్రవరి 17న (Mop-up Day) ద్వారా మిగిలిన వారికి మాత్రలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు . మండల స్థాయి,మునిసిపల్ స్థాయిలలో అధికారులు కోఆర్డినేషన్ సమావేశాలు ఏర్పాటు చేసుకోని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారుణి .గాయత్రీ ,జడ్పీసీఈఓ జానకిరెడ్డి ,డి పి ఓ సాయిబాబా,బి సి సంక్షేమాధికారి జగదీశ్ ,డీఈఓ వెంకటేశ్వర్లు , సంబంధిత శాఖల అధికారులు, వివిధ ఎన్ జి ఓ ల ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిని వెంటనే నిర్మించాలి...

- జనసేన పార్టీ నాయకుడు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ డిమాండ్




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీ 5వ పేస్‌లో ప్రభుత్వం ఆసుపత్రికై కేటాయించిన 1.72 ఎకరాల స్థలములో వెంటనే వంద పడకల ఆసుపత్రి నిర్మించాలని డిమాండ్ చేస్తూ కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ జన శ్రేణులతో కలిసి ఆసుపత్రికై కేటాయించిన స్థలం వద్దకు ప్లకార్ట్స్ పట్టుకుని నిరసన తెలియజేస్తూ ర్యాలీగా వెళ్లారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చి నివసిస్తూ ఉన్న సుమారు 4, 5 లక్షల జనాభాకు రోగాలు వస్తే ఆదుకోవడానికి ఆసియాలోనే పెద్ద కాలనీ అని గొప్పగా చెప్పుకునే కెపిహెచ్బి కాలనీలో ప్రభుత్వ ఆసుపత్రి లేకపోవడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేద మరియు మధ్యతరగతుల ప్రజలకు రోగాలు వస్తే ప్రభుత్వ ఆసుపత్రి లేనందున ప్రవేట్ ఆసుపత్రి చికిత్స కై వెళ్లి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, కూకట్ పల్లి నియోజకవర్గం లో భవన నిర్మాణ కార్మికులు, వాచ్మెన్లు, చిరు వ్యాపారస్తులు, చిన్న చిన్న ప్రైవేటు సంస్థలలో పనిచేసుకునేవారు, రిక్షా కార్మికులు, జిహెచ్ఎంసి కార్మికులు, ఇండ్లలో పని చేసుకునేవారు ఉన్నారని వారిని ఆరోగ్యపరంగా ఆదుకోవడం ప్రభుత్వం యొక్క బాధ్యతని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 2023 లో శిలాఫలకంతో శంకుస్థాపన చేసి 9 నెలలలో ఆసుపత్రిని నిర్మిస్తామని స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు ప్రజలను మభ్యపరిచారనీ ఆరోపించారు. ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే నిర్లక్ష్య ధోరణి చేస్తున్నారని, ఈ ఆసుపత్రి స్థలము కబ్జాకి గురి అవుతుందని అన్నారు. పేదలకు కేటాయించిన ఈ ఆసుపత్రి స్థలాన్ని కబ్జా చేసినా, ప్రభుత్వం అమ్ముకుంటామన్నా జనసేన పార్టీ ఊరుకోదని ,ప్రజల తరఫున తాము పోరాడుతామని అవసరం అయితే నిరాహార దీక్ష చేస్తామని ఈ సమస్యను తాను జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కోఆర్డినేటర్లు డివిజన్ , ప్రెసిడెంట్లు జనసేన పార్టీ నాయకులు మరియు వీర మహిళలు పాల్గొన్నారు.

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్‌గా దయాకర్ రాజు



**శంకర్‌పల్లి తెలుగు వెలుగు ఫిబ్రవరి 6:** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో వెలసిన 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ పదవి నుండి అంతర్జాతీయ ప్రచార కమిటీ చైర్మన్ గా దయాకర్ రాజు స్వామిని నియమిస్తూ గురువారం ఆలయ గౌరవ అధ్యక్షులు సదానందం గౌడ్, చైర్మన్ గోపాల్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అంతర్జాతీయ చైర్మన్ దయాకర్ రాజు మాట్లాడుతూ పూర్వము ఉన్నటువంటి పురాతన ఆలయం ఉన్నప్పటి నుండి ఇప్పటి వరకు 14 సంవత్సరాలుగా ఆలయ రాష్ట్ర అధ్యక్షుడిగా, ఆల్ ఇండియా కమిటీ చైర్మన్ గా విధులు నిర్వహించానని తెలిపారు. నేను ఆలయానికి చేసిన సేవలకు గుర్తుగా అంతర్జాతీయ చైర్మన్ గా నియమించారని పేర్కొన్నారు. దేశంలోనే కాకుండా, విదేశాలలో కూడా మహిమగల ఆలయ విశేష చరిత్రను ప్రతి ఒక్కరికి వివరిస్తానని తెలియజేశారు. ఇప్పటికే ఆలయానికి వేలల్లో భక్తులు వస్తున్నారని చెప్పారు. రానున్న రోజులలో శివాలయానికి లక్షల్లో భక్తులు వస్తారని దయాకర్ రాజు ధీమా వ్యక్తం చేశారు. అంతర్జాతీయ చైర్మన్ గా నియమించినందుకు ఆలయ కమిటీ సభ్యులకు, గ్రామస్తులకు దయాకర్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సాయి శివ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డంప్ యార్డ్ వెంటనే అక్కడి నుండి తొలగించాలి:ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మీడియాతో మాట్లాడు గుమ్మడిదల మండలం లోని ప్యారా నగర్ లో 150 ఎకరాలలో ఏర్పాటు చేస్తున్న డంప్ యార్డ్ వెంటనే అక్కడి నుండి తొలగించాలి రాబోయే తరాలకు నర్సాపూర్ అటవీ కనిపించకుండా పోతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం పచ్చని అడవిలో అరని చిచ్చు పెడుతున్నాదని ఆగ్రహం వక్తం చేసారు.దుండిగల్ ఎయిర్ పోర్స్ ఉన్నందున పక్షులు కూడా ఎక్కువగా ఆహారం కోసం వస్తాయని వాటి వలన విమానల రాకపోకలకు కూడా చాలా ఇబ్బందులు ఎదురయ్యే సమస్యల ను కూడా దృష్టిలో ఉంచుకొని వెంటనే ఇక్కడ ఏర్పాటు చేస్తున్న డంప్ యార్డ్ వేరే ఎక్కడికైనా తరాలనించాలని డిమాండ్ చేస్తున్నారు లేనిచో ముందు ముందు తాము ఒక ప్రణాళిక ప్రకారం దేనికైన వెనుకకు పోము అని హెచ్చరించారు.రాత్రి ఒంటిగంట సమయంలో ఉగ్రవాదులను అరెస్టు చేసినట్లు రైతులను అరెస్ట్ చేశారు రైతులను స్టేషన్లో 24 గంటలు బైండ్ ఓవర్ చేశారు మరో లగచర్ల కాకముందే కాంగ్రెస్ ప్రభుత్వం డంపు యార్డ్ నీ విరమించుకోవాలికాంగ్రెస్ ప్రభుత్వం న్యాయ స్థానాన్ని కూడా ధిక్కరించి పోలీసుల పహారాలో రాత్రికి రాత్రే వందల కొద్ది లారీలను తీసుకొచ్చి అక్కడ పని చేయిస్తుంది

## పాపిరెడ్డి నగర్ అభివృద్ధి కోసం ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి: అధ్యక్ష అభ్యర్థి చంద్ర రెడ్డి విజ్ఞప్తి





**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీలో శుక్రవారం జరిగే సంక్షేమ సంఘం ఎన్నికల్లో బస్తీకి చెందిన ఇంటి యజమానులందరూ ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని ఊట్ల చంద్రారెడ్డి బస్తీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందని ప్రతి ఒక్కరు తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. బస్తీలోని రోడ్ నెంబర్ 9 లో గల శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో పోలింగ్ జరుగుతుందన్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు ఇచ్చిన ఐడి కార్డుతో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఆధార్ , డ్రైవింగ్ లైసెన్స్ ,ఓటర్ ఐడి )ఏదైనా ఒకటి వెంట తీసుకుని వచ్చి ఓటును వినియోగించుకోవాలని చంద్రారెడ్డి సూచించారు. ఆవు దూడ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో అధ్యక్షుడిగా మరోమారు గెలిపించాలని పాపిరెడ్డి నగర్ అభివృద్ధి కోసం మరో మారు సాయి శక్తుల కృషి చేస్తానని బస్తి వాసులకు చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ఆల్విన్ కాలనీ డివిజన్ లోని ఎల్లమ్మబండ ఎన్టీఆర్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ నిర్మించిన శ్రీ షిరిడి సాయిబాబా ఆలయం వార్షికోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరియు యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హోమము, హారతి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నసమరాధన కార్యక్రమం నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకలకు శేలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, సాయిబాబా భక్తులు, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.



# ఐసిడిఎస్ సిబ్బంది అంగన్వాడీ టీచర్ల విధుల్లో నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు

**● ఎవరికి అప్పగించిన బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలి ● ఐసిడిఎస్ సూపర్వైజర్లు సిడిపిఓలతో కలెక్టర్ సమీక్ష**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపివోలు టీచర్లు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను హెచ్చరించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు, సిడిపివోలు అంగన్వాడీ సూపర్వైజర్లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెఅధికారులను ఉద్దేశించి మాట్లాడారు. నిర్మాణంలో ఉన్న అంగన్వాడీ భవనాల నిర్మాణం, టాయిలెట్స్ పనులు త్వరగా పూర్తి చేయాలి.టాయిలెట్స్ కు వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేయాలి ప్రతి అంగన్వాడీ కేంద్రాల్లో మిషన్ భగీరథ త్రాగునీరు ఇబ్బందులు తొలగించాలని అధికారులను ఆదేశించారు. కరెంట్ మీటర్ల కనెక్షన్లు ఏర్పాటుకై ఎంపీడీవోలు పంచాయతీ సెక్రటరీ తో సమన్వయంతో సమస్యను పరిష్కరించుకోవాలని సిడిపిఓ లకు సూపర్వైజర్లకు సూచించారు. అంగన్వాడి సూపర్వైజర్లు సిడిపిఓలు ప్రతిరోజు విధిగా తమ పరిధిలోని అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు జిల్లాలో అంగన్వాడీ సూపర్వైజర్లు సిడిపివోలు తమ విధుల్లో నిర్లక్ష్యం



వహిస్తున్నారని ఇకమీదట అలాంటి సంఘటనలు పునరావృతం అయితే చర్యలు తప్పవని అన్నారు నారాయణఖేడ్ మండల పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సంఘటన జిల్లాలో మరి ఎక్కడ జరగకుండా అధికారులు అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు . సుదిలాస్తులు ఉన్న భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలను సురక్షితమైన భవనాలకు తరలించాలన్నారు. అంగన్వాడి సిబ్బంది తమ విధులను సక్రమంగా నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎం, ఆశా వర్కర్లు కలిసి గ్రామంలో నిర్వహించాల్సిన సమావేశాలు, విధులను క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. ఎవరికి అప్పగించని బాధ్యతలు వారు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో బాలింతలు గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు సరైన పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు



తీసుకోవాలని పోషణ అభియాన్ టీములను ఆదేశించారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్ణీత సమయానికి, క్రమం తప్పకుండా తల్లిదండ్రులు సమావేశాలు నిర్వహించాలని ఈ సమావేశాలకు సూపర్వైజర్లు, సిడిపిఓ స్థాయి అధికారులు క్రమం తప్పకుండా హాజరుకావాలని కలెక్టర్ ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఐసిడిఎస్ సిబ్బంది వారి విధులను బాధ్యతలను తప్పకుండా నిర్వర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిణి లలిత కుమారి, జెడ్పి సీఈవో జానకి రెడ్డి, డిపిఓ సాయి బాబా, ఈఈ పి ఆర్ జగదీష్, మిషన్ భగీరథ ఈఈ పాష, సంబంధిత శాఖల అధికారులు, జిల్లాలోని సిడిపివోలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# నామినేషన్ వేసిన బిజెపి టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య..



**● ఉద్యోగ , ఉపాధ్యాయల వ్యతిరేక ప్రభుత్వాలుగా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు**

**● జీతాలు తప్ప ఏ సౌకర్యాలు పొందలేని స్థితిలో ఉద్యోగ ఉపాధ్యాయులు**

**● ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా బిఆర్ఎస్, కాంగ్రెస్‌లకు అవకాశం ఇచ్చారు.. ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వండి...**

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్ , మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీబిజెపి అభ్యర్థి మల్క కొంరయ్య గురువారం రోజున కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి , జిల్లా కలెక్టర్ పమేల సత్పతి కి నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొంరయ్య మాట్లాడుతూ గత బిఆర్ఎస్, నేటి కాంగ్రెస్ ఉద్యోగ, ఉపాధ్యాయ వ్యతిరేక ప్రభుత్వాలుగా మారాయన్నారు . ఉద్యోగ,



ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రెండు ఎకరాల ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయులు కేవలం జీతాలు పొందుతున్నారే తప్ప ఏ సౌకర్యాలు పొందడం లేదన్నారు. ముఖ్యంగా ఉద్యోగ విరమణ చెందుతున్న ఉపాధ్యాయులకు పెన్షన్, గ్రాట్యూటి, జిపిఎఫ్, సరెండర్ లీవ్ డబ్బులు, పిఆర్ సి ఇచ్చే స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం లేదన్నారు. బి ఆర్ఎస్ , కాంగ్రెస్ ఎమ్మెల్సీలు ఏనాడు కూడా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల కోసం కొట్లాడింది లేదు, శాసనమండలిలో మాట్లాడింది లేదన్నారు. ఆ రెండు పార్టీలకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం ఇచ్చినందున జరగబోయే ఎన్నికల్లోబిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలని కోరారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ప్రశ్నించే గొంతుక నవుతానన్నారు. అనంతరం కరీంనగర్లోని ఎమ్మెల్సీ ఎన్నికల కార్యాలయంలో బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కరీంనగర్ బిజెపి టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల కోఆర్డినేటర్ ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, శాంతి కుమార్ , జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి లు మాట్లాడారు. జరగబోయే ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు చేపట్టాల్సిన కార్యక్రమాల పై తగిన సూచనలు చేస్తూ, దిశానిర్దేశం చేశారు. నామినేషన్ కార్యక్రమంలో మాజీ టీచర్స్ ఎమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, తపస్ రాష్ట్ర అధ్యక్షులు హనుమంత రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, నిజామా బాద్ జిల్లా మాజీ అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శితాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, నరహరి లక్ష్మారెడ్డి , దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్చకులు అందరికీ గ్రాంట్ ఇన్ ఎయిడ్ ద్వారా జీతాలు ఇవ్వండి

**● పది లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యము,**

**● ధూప దీప నైవేద్య అర్చకులకు ఉద్యోగ భద్రత ఇవ్వండి**

**● జే.ఏ.సీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ**

**రామడుగు , ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** దేవాలయ శాఖలో పనిచేస్తున్న 122 మంది అర్చక ఉద్యోగులను కార్య నియామకాల్లో నియమించబడ్డవారికి గ్రాంటినెయేడ్ వర్తింపజేయాలని ఆదేశాలు ఇచ్చారు.. 2014 వరకు పనిచేస్తున్న 107 మంది అర్చక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి వారికి గ్రాంటినేయెడ్ లో పొందుపరచాలని ఆదేశాలు ఇచ్చారు.ఈ మేరకు ఫైనాన్స్ సెక్రటరీ తో మాట్లాడుతానని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 577 జీవో ప్రకారంగా 5625 మంది అర్చకులకు ఉద్యోగులకు గ్రాంటినేయెడ్ ద్వారా వేతనాలు రావాల్సి ఉండగా కేవలం 3000 మందికే వర్తింపజేసి పెద్ద దేవాలయాలు మినహాయింపు చేసి 121 జీవో తీసుకువచ్చి ఇంకా వెయ్యి మంది అర్చక ఉద్యోగులకు గ్రాంటీనేయెడ్ రావాలని వారిని కోరగా వెంటనే కమిషనర్ తో మాట్లాడి 121 జీవో పై పరిశీలించి అర్హత ఉన్నటువంటి అర్చక ఉద్యోగులందరికీ గ్రాంటి నేయెడ్ లో చేర్చాలని సూచించారు అదేవిధంగా అర్చక వెల్ఫేర్ బోర్డులో సమృద్ధిగా నిధులు ఉన్న ఒక సంవత్సరానికి గాను అర్చక ఉద్యోగులకు కోటి రూపాయలు కూడా ఖర్చు పెట్టడం లేదని ఒక సంవత్సరానికి గాను 15 కోట్ల



రూ. లు నిధులు సమకూర్చున్న కోటి రూపాయలు ఖర్చు పెట్టకపోవడం శోచనీయమని అర్చక సంఘాలు వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి రిటైర్మెంట్ అయినటువంటి అర్చక ఉద్యోగులకు 10 లక్షల రూపాయలు గ్రాటివిటీ అందించాలని. రిటైర్మెంట్ అయినంక పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి అదేవిధంగా ఇన్సూరెన్స్ కంపెనీలకు అర్చక వెల్ఫేర్ బోర్డు నుండి నిధులు కేటాయించి హెల్త్ కార్డు అందించాలని ఆనారోగ్య సమస్యలతో బాధపడుతున్న అర్చక ఉద్యోగులకు ఇన్సూరెన్స్ ,హెల్త్ కార్డు ఉపయోగపడుతుందని సెక్రటరీ దృష్టికి తీసుకోవడం జరిగింది వారు సానుకూలంగా స్పందించి వెంటనే అర్చక వెల్ఫేర్ బోర్డు చైర్మన్ భూపరి పాలన శాఖ కమిషనర్ నవీన్ మిత్తల్ కు రిపోర్టు పంపాలని , నేను కూడా నవీన్ మిత్తల్ తో మాట్లాడతానని పేర్కొన్నారు. అదేవిధంగా ధూప దీప నైవేద్యంలో పనిచేస్తున్న అర్చకులను రెగ్యులరైజ్ చేసి ధూప దీప నైవేద్య స్కీమును వెంటనే తొలగించాలని కనీస పిఆర్సి వారికి వర్తింపజేయాలని సెక్రెటరీ దృష్టికి తీసుకురావడం జరిగినది.



## ఆక్రమణ స్థలంలో గుడి నిర్మాణంపై వివాదం

**- భారీ పోలీసు బందోబస్తు**

**తెలుగు - వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి శివారు కొత్తూరులో ఎటువంటి అనుమతులు లేకుండా ఆలయం నిర్మించి నేడు(శుక్రవారం) ప్రారంభోత్సవానికి ఆలయ కమిటీ ఏర్పాటు చేయడం ఇది అధికారుల దృష్టికి రావడంతో సంబంధింత అధికారులు నిర్వాహకులకు నోటీసులు జారీ చేశారు.దీంతో విగ్రహ ప్రతిష్ట లో అయోమయం నెలకొంది.చివరికి అది ప్రభుత్వానికి సంబంధించిన భూమి కావడంతో విగ్రహ ప్రతిష్ట జరక్కుండా ప్రస్తుతం భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో విగ్రహ ప్రతిష్ట నిలిచిపోయింది.ఈ సందర్భంగా అనపర్తి విచ్చేసిన అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు మాట్లాడుతూ ఎటువంటి అల్లర్లు జరగకుండా అనపర్తి శివారు కొత్తూరులో భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ నిర్మాణం జరిగిన స్థలం దేనికి సంబంధించిందో అన్ని రికార్డులు పరిశీలించిన తర్వాత తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అడిషనల్ ఎస్పి తెలిపారు.అంత వరకు విగ్రహ ప్రతిష్ట ఆపాలని నిర్వాహకులకు తెలియజేయడం జరిగిందని అన్ని అనుమతులు పొందిన తర్వాతే విగ్రహ ప్రతిష్ట జరపాలని చెప్పడం జరిగిందని అడిషనల్ ఎస్పీ సుబ్బరాజు విలేకరులకు చెప్పారు.

## జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**రుద్రవరం, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** రుద్రవరం ఆదర్శ పాఠశా ల విద్యార్థినీలు పి. డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో,కడప జిల్లాలో మైదుకూరులో ఈనెల 3,4 తేదీల్లోజరిగిన రాష్ట్ర స్థాయి జంప్ రోప్ పోటీల్లో స్పందన , రాజేశ్వరి, నర్మదా, వర్షిత గోల్డ్ మెడల్ సాధించి సత్తా చాటి, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారు అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది వారిని అభినందించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ స్థాయి క్రీడలకు ఎంపిక కావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. 11న మహారాష్ట్ర నాసిక్‌లో జరగబోయే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పి. డి శ్రీనివాసులు అన్నారు .ఎంతో కష్ట పడి బాగా కోచింగ్ ఇచ్చిన పి.డి శ్రీనివాసులు నీ ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయ బృందం నీ అభినందించారు.

## సాయిబాబాకు ఘనంగా పూజా కార్యక్రమాలు

**సిరివెళ్ల,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** మండల కేంద్రానికి అతి సమీ పంలో కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి దగ్గరగా సిరివెళ్ల మెట్ట వద్ద ఉన్న శ్రీ సాయిబాబా గుడి లో గురు వారం ఘనంగా సాయిబాబా కు ఆలయ పూజారి సాంబిరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీ సాయిబాబాకు నూతన వస్త్రాలు ధరించి పూల మాలలతో వెండి బంగారు ఆభరణాలతో తయారు చేసిన బంగారు వస్తువులను స్వామి వారికి అలంకరించారు. అనంతరం స్వామి వారికి అభిషేకాలు ,పూలాభిషేకం కుంకుమార్చన తదితర హారతులను ఇచ్చారు. అనంతరం సాయిబాబాను దర్శించుకునేందుకు భక్తులకు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకుని తమ మొక్కుబడుల ను తీర్చుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారిని దర్శించుకున్నందుకు సిరివెళ్ల భక్తులే కాకుండా ఇతర గ్రామాల నుండి మండలాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల కోరికలు నెరవేరడంతో భక్తులు కానుకల రూపంలో హుండిలో సమర్పిం చుకున్నారు.

## అహోబిలేసుని దర్శించుకున్న మాజీ ఎంపీ గంగుల

**ఆళ్లగడ్డ,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** ప్రముఖ వైష్ణవి క్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి పారువేట ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం స్వామి పల్లకి ప్రతాప్ థియేటర్ వద్దకు చేరుకోగానే మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి దంపతులు, సోదరుడు సుదర్శన్ రెడ్డి, కుమారుడు ఫణి కృష్ణారెడ్డి తదితరులు ఉత్సవ పల్లకిని సాదరం గా ఆహ్వానించి స్వయంగా వారే భుజాన మోశారు. అనంతరం పల్లకిలో వెలిసిన శ్రీ జ్వాల నరసింహ స్వామి, శ్రీ ప్రహ్లాద వరద స్వాములను వారు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి, కే డి సి సి బ్యాంక్ డైరెక్టర్ నాసారీ వెంకటేశ్వర్లు, అమర్ రెడ్డి, గొట్లూరు సుధాకరరెడ్డి, గంగుల రామిరెడ్డి తదితరులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

## మహిళా సమాఖ్య పేదరిక నిర్మూలనకు వ్యూహ ప్రణాళికలు నిర్దేశించుకుని కృషి చేయాలి

● వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు



**వేముల ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** ద్వాక్రా సంఘాలు (గ్రామ సంఘాలు మండల మహిళా సమాఖ్య పేదరిక నిర్మూలనకు ఒక విజన్ మిషన్ నిర్దిష్టమైన లక్ష్యము,వ్యూహం ప్రణాళికలు నిర్దేశించుకుని కృషి చేయాలని వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు పేర్కొన్నారు. వేముల మండల కేంద్రంలోని స్థానిక శ్రీశక్తి భవన్ నందు గురువారం ఉదయం మండల మహిళా సమాఖ్య కార్యవర్గ సభ్యులకు,గ్రామ సమాఖ్య అసిస్టెంట్లకు కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్స్ సుపరిపాలన మరియు ఉప కమిటీల బాధ్యతల పైన శిక్షణ కార్యక్రమాన్ని మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు శ్రీలక్ష్మి అధ్యక్షతనలో ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా మాస్టర్ ట్రైనర్ వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ...కమ్యూనిటీ బేస్ట్ ఆర్గనైజేషన్స్ ఉత్తమ సేవలు అందించి మంచి ఫలితాలు సాధించాలంటే పాలకవర్గ సభ్యులు,ద్వాక్రా మహిళా సంఘ సభ్యులు,వెలుగు సిబ్బంది మూడు మూల స్థంభముల లాగ సమన్వయంతో పనిచేసే ద్వాక్రా సభ్యుల యొక్క మెరుగైన జీవనోపా దులకు ఏర్పాటుకు నిధుల సమీకరణ నిధుల మంజూరు లో అత్యంత పారదర్శకంగా పనిచేసి ఆదాయ వనరులు పెంచుటకు మార్గాలు అన్వేషించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్ కమ్యూనిటీ కోఆర్డినేటర్ జ్యోతి మాట్లాడుతూ...వెలుగు సిబ్బంది విధులు బాధ్యతలు ద్వాక్రా లీడర్లు,పాలకవర్గ సభ్యుల విధులు బాధ్యతలు సభ్యుల యొక్క విధులు బాధ్యతలు స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు.గ్రామ సమాఖ్యలలోను మండల మహిళా సమాఖ్యలలోను పని విభజన మరియు భాగస్వామ్యం కోసం ఉప కమిటీలు ప్రత్యేకత బాధ్యతలను విధులను కలిగి ఉన్నాయని గుర్తు చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ సమాఖ్య అసిస్టెంట్లు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు,మండల మహిళా సమాఖ్య అకౌంటెంట్ చిన్నారెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉండాలి

● మద్యం సేవించి వాహనాలు నడపరాదు: బద్వేలు అర్బన్ సి.ఐ ఎం.రాజగోపాల్



**బద్వేలు ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాల మేరకు స్కూల్ బస్సులకు ఎలాంటి ప్రమాదాలకు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్నిప్రమాదాల నిరోధానికి తీసుకోవాల్సిన చర్యలపై డ్రైవర్లకు, క్లీనర్లకు పోలీస్, రవాణా, అగ్నిమాపక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో బద్వేలు పట్టణం లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బద్వేలు అర్బన్ సి.ఐ ఎం.రాజగోపాల్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా మాసోత్సవాల నేపథ్యంలో స్కూల్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్ మరియు రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో డ్రైవర్ల నిర్లక్ష్యం మరియు అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్ బస్ ల కి సంబంధించి అన్ని వాహన పత్రాలు కలిగి వుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలన్నారు. వర్షాకాలంలో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యం పై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలను స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక, ముందు చూసుకొన్నాకనే వారిని దించాలి, పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. వర్షాకాలంలో బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్ మరియు వైపర్స్ పనిచేస్తున్నాయా లేదో చెక్ చూసుకోవాలని సూచించారు. ఎం.వి.ఐ శేఖర్ రావు మాట్లాడుతూ మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమ తమ పిల్లలని స్కూల్ కి బస్సుల్లో పంపిస్తున్నారని వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సందర్భంగా తెలియజేశారు. ఎవరైనా ట్రాఫిక్ నియమనిబంధనలు పాటించక పోతే వారిపై చట్టపరమైన చర్యలు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. నిబంధనలు పాటించని స్కూల్ బస్సులపై పోలీస్ , ఆర్టీఏ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ నిబంధనలు పాటించని బస్సులను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.అగ్నిప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై స్కూల్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లకు అవగాహన కల్పించారు. మాక్ డ్రిల్ నిర్వహించి చేపట్టాల్సిన జాగ్రత్తలను అగ్నిమాపక అధికారి చంద్రుడు వివరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు ఎస్.ఐ సత్యనారాయణ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, స్కూల్ బస్సు డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.ం

## విద్యార్థులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు



**కడప రూరల్ ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** కడప జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ ఆదేశాలమేరకు జిల్లా లోని విద్యార్థులు మంచి పౌరులుగా ఎదిగేలా పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా గురువారం నగరంలోని గాంధీనగర్ మునిసిపల్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగేలా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మహిళా పి.ఎస్ సి.ఐ జి.ఈదురు బాషా విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశ నుండే సమాజం పట్ల బాధ్యతాయుతంగా ఉంటూ మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బాగా చదువుకుని సమాజానికి, దేశానికి సేవ చేయాలని సి.ఐ సూచించారు. తల్లిదండ్రుల ఆశల్ని, ఆశయాలను నెరవేర్చేలా మీ వంతు కృషి చేసి విజయం సాధించాలని ఆకాంక్షించారు. దేశ భవిష్యత్తు విద్యార్థులపై, యువతపై ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకుని నడుచుకోవాలని సి.ఐ సూచించారు. అవగాహన కార్యక్రమం లో పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, డయల్ – 100, రహదారి భద్రత, సోషల్ మీడియా %o% సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను మహిళా పి.ఎస్ సి.ఐ ఈదురు బాషా తెలియజేశారు. కార్యక్రమం లో మహిళా పి.ఎస్ ఎస్.ఐ సి.శ్రీనివాసులు, యాంటి – హ్యూమన్ ట్రాఫికింగ్ ఎస్.ఐ శాంతమ్మ, హెడ్ కానిస్టేబుల్ వై.సహదేవ్ రెడ్డి, మహిళా కానిస్టేబుల్ సి.అపర్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ నియమాకాల్లో సత్తా చాటిన శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు







**రాయచోటి బ్యూరో ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని విద్యార్థుల కోసం గురువారం నాడు డీకోడింగ్ ల్యాబ్స్ సంస్థ , బెంగుళూరు నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ ఉద్యోగ నియామకాల కార్యక్రమానికి హాజరైన డీ కోడింగ్ ల్యాబ్స్ డైరెక్టర్ రవి శాస్త్రి, మరియు హెచ్ ఆర్ మేనేజర్ వినోద్ కుమార్ హాజరైన విద్యార్థినీ విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ ఐటీ రంగ నియామకాల విధివిధానాలను, రాత పరీక్ష ,గ్రూప్ డిస్కషన్, వంటి అంశాలపై సంపూర్ణ అవగాహన కలిగించారు. శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగం ఉద్యోగ రంగాన్ని అధిగమించి తిరిగి నియామకాల జోరు అందుకుంటున్నదని వివరించారు. సంస్థ నిర్వహించిన వివిధ దశల ఎంపిక ప్రక్రియలో కళాశాల నుండి 5మంది విద్యార్థినీ విద్యార్థులు కే .సాత్విక, ఎం మనీషా, సి. వెన్నెల, వి. సాయి ప్రసన్న మరియు వై. అమర్నాథ్ రెడ్డి ప్రతిభ కనబరిచి సాఫ్ట్వేర్ ట్రైనీ ఉద్యోగాలకు ఎంపికయ్యారని వివరించారు. ఎంపికైన వారికి నాలుగు లక్షల వార్షిక వేతనం అందుతుందని తెలియజేశారు. కళాశాలలో ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలను కల్పించడానికి అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తున్నామని పోటీ పరీక్షల ప్రతిభ కనపరచడానికి అవసరమగు అర్థమెటిక్, కమ్యూనికేషన్ స్కిల్స్ ,రీజనింగ్ వంటి అంశాలపై ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ ,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి కొత్తపల్లి ఇంతియాజ్ , వివిధ విభాగాల అధిపతులుఅధ్యాపకులు అభినందించారు.

## గోకులం షెడ్డు నిర్మాణంలో అక్రమం

● ఉపాధి హామీ పథకానికి తూట్లు



**వరదకొండ ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** గోకులం షెడ్డు నిర్మాణంలో అక్రమం చోటు చేసుకుంది. మండల పరిధిలోని నెరవెట్ల గ్రామంలో గోకులం షెడ్డు నిర్మాణం కోసం ఉపాధి పథకం కింద రెండు లక్షల 20వేల రూపాయలు మంజూరు చేశారు. గ్రామానికి చెందిన జగన్నాథ్ అనే వ్యక్తి పేరిట గోకులం షెడ్డు నిర్మించారు. ఇతనికి సొంత స్థలం లేదు. ఒక్క పశువు కూడా లేదు. గ్రామంలోని ఏ వ్యక్తిని విచారించిన ఇది తేట తెల్లం అవుతుంది. గ్రామమేపీకి చెందిన వన్నారెడ్డి స్థలంలో గోకులం ఏర్పాటుచేసి అధికారులు అక్రమాలకు తెరలేపారు. సంబంధిత అధికారులు ఆఘమేఘాలపై పొజిషన్ సర్టిఫికెట్, పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులు ఉన్నట్లు ధ్రువీకరించినట్లు గ్రామస్తుల విశ్వసనీయ వర్గాల సమాచారం. యాజమాని కానీ, గోకుల షెడ్డు నిర్మాత జగన్నాథ్ పేరిట పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు కోసం రెవెన్యూ అధికారులు తొలత మీనమేషాలు లెక్కించి తర్వాత ఆమ్యామ్యాలు తీసుకొని సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు సమాచారం. ఇది ఇలా ఉంటే ఒక్క పశువులేకున్నప్పటికీ పశుసంవర్ధక శాఖ అధికారులు పశువులు ఉన్నట్లు నిర్ధారణ చేయటం కొసమెరుపు. అధికారుల అక్రమాల నడుమ గోకులం షెడ్డు అట్టహా సంగా నిర్మించి అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. తాజాగా గురువారం నాడు గోకులం షెడ్డు ప్రారంభించారు. మండల ప్రజా పరిషత్ అధికారి, ఉపాధి హామీ అధికారి ప్రారంభోత్సవం చేశారు. క్షేత్ర సహాయకులు హాజరు కాలేదు. కనీస సమాచారం అతనికి లేదు. పేరు ప్లేస్ ఒకరిది, నిర్మాణం మరొకరిది. ఇంత జరుగుతున్నప్పటికీ గ్రామానికి చెందిన ఓ కమ్యూనిస్టు నాయకుడు కమిషన్ కోసం కక్కుర్తి పడ్డారని స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.. మాటల్లో నిజాయితీ సిద్ధాంతాల్లో అవినీతి అన్న చందంగా మారింది. అవినీతి అక్రమాలు ఎండగట్టటం, ఊర్వార పట్టటం ఆయన మాటల వరకే ఉంది. చేతల్లో మాత్రం శూన్యంగా మారిందని గ్రామస్తులే చెవులు కోరుకుంటున్నారు. గ్రామంలో జరిగే అవినీతి అక్రమాలను ఖండించే శక్తి అతనికి లేకపోగా, అతను ఒక పెద్ద జిల్లా నాయకునిగా బిల్డప్ ప్రకటనలు గుప్పించటం రివాజ అయింది. ఓకే ఇంటికి మూడు నిర్మాణ బిల్లులు పొందటంతో ఆయన ఈ అక్రమాన్ని ఎండగట్ట లేకపోయారనే భావన సర్వత్రా ప్రజల్లో ఉంది. కల్లుండి కబోదిలా, నోరు ఉండి మూగవానిలా, వాస్తవాలు వినికిడి లోపంగా ఆ నేత నైజం మారింది. ఎదుటివారి తప్పును ప్రశ్నించే ముందు తాను నిజాయితీగా ఉండి ప్రశ్నించాలి. అందుకే ఆయనలో నైతికత ఖండన శక్తి లోపించింది.ఏది ఏమైనప్పటికీ పశువులు లేని గోకులం షెడ్, ప్లేజ్ ఒకరిది నిర్మాణం మరొకటి పేరిట జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి, ఉపాధి హామీ పథకం లక్ష్యం నెరవేరే దిశగా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.

## ప్రభుత్వ సబ్సిడీతో సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి దరఖాస్తు చేసుకోండి: కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** నగరంలో సొంత స్థలం కలిగి ఉండి ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 పథకం కింద ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి తిరుపతి నగరంలో అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని తిరుపతి నగరపాలక కమిషనర్ ఎన్.మౌర్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరంలో సొంత స్థలం కలిగి ఉండి PMAY 2.0 పథకం కింద ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ ద్వారా 2 లక్షల 50 వేల ప్రభుత్వ సబ్సిడీ ద్వారా సొంతంగా ఇల్లు నిర్మించుకోవడానికి ఆసక్తి ఉన్న లబ్ధిదారులు మీ దగ్గరలో ఉన్న సంబంధిత వార్డు సచివాలయం లో అమెనిటీ సెక్రెటరిని కలసి, లబ్ధిదారుల ఆధార్ కార్డులు, రేషన్ కార్డు, పాన్ కార్డు, కులం సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ల్యాండ్ డాక్యుమెంట్స్, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్ తదితర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## వెటర్నరీ యూనివర్సిటీ జూడాల సమ్మె ఉధృతం

**తిరుపతి ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** తిరుపతి ఎస్వీ వెటర్నరీ యూనివర్సిటీ జూడాల సమ్మె ఉధృతం చేశారు. యూనివర్సిటీ నుంచి ర్యాలీగా బయలుదేరి బాలాజీ కాలనీకి చేరుకున్నారు. అక్కడ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రభుత్వం యూజీ, పీజీ విద్యార్థులకు స్టైపెండ్ పెంచాలని, అన్ని విభాగాల తరహాలో తమకు కూడా స్టైపెండ్ ఇవ్వాలని, రూ.7వేలతో తాము ఎలా చదువుకోవాలని ప్రశ్నించారు.

## వ్యాసరచన పోటీల్లో ఉషాకిరణ్ విద్యార్థినికి ప్రథమ బహుమతి


**వేంపల్లె ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** మండల స్థాయి వ్యాసరచన పోటీల్లో స్థానిక ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి సాధించినట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి తెలిపారు. బుధవారం జంతు సంక్షేమ పక్షోత్సవాల సందర్భంగా స్థానిక విద్యా వనరుల కేంద్రంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. తమ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి.వి ఉష పోటీల్లో పాల్గొని ప్రథమ బహుమతి కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు. అలాగే పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ కె.మంగేశ్వర రావు చేతుల మీదుగా విద్యార్థినికి జ్ఞాపిక, ప్రశంస పత్రాన్ని అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ స్టాలిన్, పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, పశు వైద్యులు డాక్టర్ సాదిక్ బాషా, జంతు సంక్షేమ సంఘం సభ్యులు గోవర్ధన్, సుమన్ పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**పులివెందుల ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పులివెందుల పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతూ ఉన్నాయి.పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారితో పాటు దేవేరులకు అభిషేక అర్చన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహిస్తున్నారు .అంతేకాకుండా ఆలయం ముందు భాగంలో ప్రత్యేక గీతాలాపన కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేసి స్వామివారికి కీర్తనలను భజనలను నిర్వహిస్తూ ఉన్నారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలతో పాటు బ్రహ్మోత్సవాల కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ ఉన్నారు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరాలను సమర్పించడంతోపాటు తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు.

## శ్రీ కృష్ణ మందిరం వార్షికోత్సవంలో పాల్గొన్న తులసి రెడ్డి

**వేంపల్లె ఫిబ్రవరి 06(తెలుగు – వెలుగు):** వేంపల్లి మండలం , కుమ్మరాం పల్లె గ్రామం వద్ద శ్రీ కృష్ణ మందిరం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వాహకులు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ సమాజం లో దుర్మార్గం ఎక్కువై ,సన్మార్గం తగ్గి పోయినప్పుడు దుష్ట శిక్షణ,శిష్ట రక్షణ కోసం భగవంతుడు భూమిమీద అవతరిస్తాడన్నారు.ఆ అవతారాలే దశావతారాలు. అవి.మచ్చావతారం కూర్మావతారం. .వరాహ అవతారం. నరసింహవతారం. వామనావతారం.పరసు రామావతారం. రామావతారం.కృష్ణావతారం, బుద్ధావతారం, కలికి అవతారం. దశావతారాలలో కృష్ణావతారం 8వ అవతారమన్నారు. శ్రీకృష్ణుడు పూతన,చాణూరుడు, కంసుడు, నరకాసురుడు, శిశుపాలుడు,దంతవక్రుడు మొదలగు దుర్మార్గులను సంహరించాడు. కురుక్షేత్ర సంగ్రామంలో ధర్మపరులైన పాండవుల పక్షాన నిలిచాడు భగవద్గీత సమాజానికి శ్రీకృష్ణ పరమాత్మ ఇచ్చిన వరం.ఈ కృష్ణ మందిరం ద్వారా ఈ ప్రాంతం లో ఆధ్యాత్మిక భావాలు వ్యాప్తి చెందాలని తులసి రెడ్డి అన్నారు.ఈ వార్షికోత్సవంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీయుతులు అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,రమణ, నాగరాజు, వినయ్‌లు పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ మాధవరావు కుటుంబానికి ఏపీఎంపీఏ అండగా ఉంటుంది

**- ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్**
**- రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్**



**విజయవాడ ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** ఎన్టీఆర్ జిల్లా, జి.కొండూరు మండలం వెల్లటూరు ఇటీవల కాలంలో అస్వస్థతకు గురైన సీనియర్ జర్నలిస్ట్ సాక్షి రిపోర్టర్ అబ్బదాసరి మాధవరావుని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ఎన్టీఆర్ జిల్లా ఏపీఎంపీఏ నాయకులతో కలసి వెల్లటూరు గ్రామంలో పరామర్శించారు. శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూ మాధవ కుటుంబానికి అన్ని వేళల అండగా ఉంటుందని అన్నారు.జర్నలిస్టుల హెల్త్ స్కీమ్ ద్వారా ఆర్థిక తోడ్పాటును కల్పించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు..సామాజ శ్రేయస్సు కోసం ప్రభుత్వానికి, ప్రజలకు వారధులుగా నిత్య శ్రామికులుగా పనిచేస్తున్న ఉద్యోగ భద్రత,జీతభత్యాలు లేని జర్నలిస్టులను ప్రభుత్వాలు గుర్తించి వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని అన్నారు

## కొత్త లైబ్రరీ అడ్వైజరీ కమిటీ చేత మొదటి సమావేశం

**- కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి**



**కడప రూరల్ ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీలో లైబ్రరీ అడ్వైజరీ కమిటీ సమావేశం కన్వీనర్ మరియు ప్రొఫెసర్ ఎస్. రఘునాథ రెడ్డి, ప్రిన్సిపాల్, వైవీయు కళాశాల చేత నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభ్యులు ప్రొఫెసర్ ఎ.జి.దాము, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ప్రొఫెసర్ కె.గంగయ్య, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, ప్రొఫెసర్ పి.రామ దేవి, డీన్, ఫ్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్, డాక్టర్ బి.ప్రసాద రావు, లైబ్రరీ అసిస్టెంట్ గ్రేడ్-1, ఆర్.విజయ్ కుమార్, లైబ్రరీ అసిస్టెంట్ గ్రేడ్-1 హాజరయ్యారు. ఈ సమావేశంలో పాఠ్యపుస్తకాల కొనుగోలు, జర్నల్స్ మరియు ఇ-జర్నల్స్ సేకరణ, వివిధ డిజిటల్ లైబ్రరీ సాఫ్ట్వేర్లకు సభ్యత్వం పొందే విషయాలు చర్చించబడ్డాయి. ఈ చర్చలు లైబ్రరీ వనరులు మరియు సేవలను మెరుగుపరచడానికి మరియు సంస్థ యొక్క అకాడమిక్ లక్ష్యాలతో సమలేఖనం చేయడానికి లక్ష్యంగా ఉన్నాయని పబ్లిక్ రిలేషన్స్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పి.సరిత తెలిపారు.

## అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**పులివెందుల ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** పులివెందుల పట్టణంలో వెలసిన శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పులివెందుల పట్టణంలో అంగరంగ వైభవంగా జరుగుతూ ఉన్నాయి.పట్టణంలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారితో పాటు దేవేరులకు అభిషేక అర్చన కార్యక్రమాలతో పాటు ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు నిర్వహిస్తున్నారు .అంతేకాకుండా ఆలయం ముందు భాగంలో ప్రత్యేక గీతాలాపన కార్యక్రమాలను కూడా ఏర్పాటుచేసి స్వామివారికి కీర్తనలను భజనలను నిర్వహిస్తూ ఉన్నారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలతో పాటు బ్రహ్మోత్సవల కార్యక్రమాన్ని కూడా నిర్వహిస్తూ ఉన్నారు భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయ కర్పూరాలను సమర్పించడంతోపాటు తీర్థప్రసాదాలను స్వీకరించి స్వామి వారి కృపకు పాత్రులవుతున్నారు.





# సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఆర్టిఐ కమిషనర్లను నియమించాలి

**● సమాచార హక్కు చట్టం సామాన్యుడి చేతిలో వజ్రాయుధం ● తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ఏకగ్రీవంగా ఎన్నిక**

**హైదారాబాద్ ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా గోపీనాథ్ కట్టెకోల ను నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో పకడ్బందీగా అమలు చేయాలని, ఆర్టిఐ బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజలుకోరిన సమాచారాన్ని 30 రోజుల్లోపు ఇవ్వాలని, వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగినప్పుడు, ప్రాణహాని ఉన్నప్పుడు కేవలం 48 గంటలలో సమాచారం అధికారులు ఇవ్వాలని అన్నారు.సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో బ్రహ్మాస్త్రం అని ప్రజలతోపాటు అధికారులు కూడా ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని గ్రామ పంచాయతి నుండి మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకొని 30 రోజుల్లో సమాచారం



తీసుకోవచ్చని అన్నారు. ఈ చట్టాన్ని ప్రజా ప్రయోజనాల నిమిత్తం సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేయకూడదని అవసరమైన సమాచారం మేరకే ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచారం తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన గోపీనాథ్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం గ్రామ పంచాయతీలు మొదలుకొని పార్లమెంటు వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ప్రతి పౌరుడు దరఖాస్తు చేసుకొని తనిఖీ చేయవచ్చన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వెన్నెముక అయిన సమాచార హక్కు చట్టం 2005 కు సంబందించిన 4 (1) బి సంబంధించిన 17 అంశాల సమాచారం, రిజిస్టర్ 1, రిజిస్టర్ 2 న గల కాపీలను ఉచితంగా, స్వచ్ఛందంగా ప్రజలకు కోరినప్పుడు అధికారులు ఇవ్వాలని అన్నారు.మూడో వ్యక్తి సమాచారం విషయంలో ప్రజా ప్రయోజనాలకు ఉపయోగపడే సమాచారం అయితే సెక్షన్ 11 (1) ప్రకారంగా దరఖాస్తుదారునికి అధికారులు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇవ్వని అధికారులకు కనిష్టంగా 250 నుండి గరిష్టంగా 25 వేల వరకు జరిమానాలు సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ విధిస్తారు అని అన్నారు.సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం సిబిఐ, సిఐడి, కోర్టు జడ్జిమెంట్, దేశ భద్రత సమాచారం, పోలీస్ స్టేషన్ భద్రత, ఆయుధాల సమాచారాన్ని మినహాయించబడిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ చట్టాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతిని బయటకు తీయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బత్తుల మహేష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి దీపక్ కులకర్ణి,పందుల రాజు గౌడ్, కె.రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11 నుంచి పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలు

**● శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి**

**పులివెందుల ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** భారతదేశంలో మధ్యరంగ క్షే త్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీ పులివెందుల శ్రీరంగనాథ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు శ్రీ రంగనాథ స్వామి గ్రూప్ అఫ్ టెంపుల్స్ చైర్మన్ చింతకుంట సుధీకర్ రెడ్డి ఆలయ ఈవో కె.వి.రమణలు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రధానంగా ఫిబ్రవరి 14వ తేదీన హనుమద్ వాహన సేవ, 15వ తేదీన గరుడ వాహన సేవ, 16వ తేదీన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం 17వ తేదీన బ్రహ్మరథోత్సవ కార్యక్రమాలు ఉంటాయని వారు వెల్లడించారు. ఫిబ్రవరి 11వ తేదీన బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని అనంతరం అదే రోజు ఉదయం 9 గంటల నుంచి సూర్యప్రభ వాహనంపై, సాయంత్రం 6 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీరంగనాథ స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తారన్నారు. 12వ తేదీన సింహ వాహన సేవ ,13వ తేదీన చేసే వాహన సేవ ,18వ తేదీన అశ్వవాహన సేవ, 19వ తేదీన హంస వాహన సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. 17వ తేదీన రాత్రి ముత్యాల పందిరి వాహనంపై స్వామివారు ఊరేగింపు ఉంటుందన్నారు..**బ్రహ్మోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలు.** శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవస్థానం



ఆధ్వర్యంలో 11వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాత్రి 8 గంటల నుంచి పూలంగళ్ల సర్కిల్ వద్ద ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు వారు వివరించారు. 11వ తేదీన శ్రీ పడమటి వీరాంజనేయ స్వామి దేవస్థానం బృందం వారిచే తాళం భజన కార్యక్రమం ఉంటుంది. 12వ తేదీన నులిగొమ్మ శ్రీధర్ శర్మ గారిచే భక్తి గీతాల ఆలాపన కార్యక్రమం అనంతరం ప్రమీల భాగవతారిణి వారిచే హరికథ కాలక్షేపం ఉంటుంది. 13వ తేదీన శ్రీ యువ రాజా కళానిలయం చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, 14వ తేదీన గాలివీడు డాక్టర్ నాగేశ్వరరావు బృందం వారిచే సాసవల చిన్నమ్మ కథ ఉంటాయి. 15వ తేదీన ఎక్సలెంట్ నాగార్జున స్కూల్ పులివెందుల విద్యార్థులచే డాన్స్ మాస్టర్ సురేష్ ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన కార్యక్రమాలు ఉంటాయి. 16వ తేదీన పులివెందుల రాజా కళానిలయం చిన్నారులచే సా%శీ%స్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. బ్రహ్మ రథోత్సవం 17వ తేదీన ఉదయం నాగయ్య బృందం వారిచే శ్రీ



లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వేషధారణ నృత్యాలు, గురువులు అంకన్న అమర్నాథ్ బృందం చే చెక్కభజన కార్యక్రమం ఉంటుంది. 18వ తేదీన శివ జ్యోతి నాటక కళానికేతన్ వారికి నవరత్నాలు డ్రామా ప్రదర్శిస్తారు. 19వ తేదీన శ్రీ వాల్మీకి నాట్యమండలి పులివెందుల వారిచే సత్య హరిచంద్ర పూర్తి నాటకం ప్రదర్శిస్తారు. బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు పిలుపునిచ్చారు.

# ప్రతి ఇంటా ప్రగతి.. అదే పి-4 పాలసీ లక్ష్యం: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప వఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇంటినీ ప్రగతి పథంలో నడిపించి.. అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో.. రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం నుండి.. రాష్ట్రంలో పేదరికాన్ని సమూలంగా దూరం చేసే దిశగా.. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో అమలు చేయనున్న పి-4 ప్రణాళికపై.. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగా హాలు నుండి.. జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జేసీ అదితిసింగ్, జెడ్పి సీఈవో ఓబులమ్మ, సీపీవో హాజరతయ్య, కెఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.సీఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పార్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు,




వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను భాగస్వామ్యం, వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో చేపట్టి అత్యంత విజయవంతంగా నిర్వహించిన.. "జన్మ భూమి" కార్యక్రమం స్ఫూర్తిగా.. జిరో పావర్టీ, పి-4, నియోజకవర్గ విజన్ ప్లాన్ ను ఒక సమిష్టి శక్తిగా అమలు చేయాలన్నారు. అందుకు సంబంధించి రాబోయే 30 రోజుల్లో, ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూపాలన్నారు.ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం సర్వేను ప్రణాళికా విభాగం రూపొందిస్తుందన్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 7 నుండి 22వ తేదీ వరకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈ సర్వేలో జిల్లా పౌరులను భాగస్వామ్యం చేసే లక్ష్యంగా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ.. రానున్న 5 సంవత్సరాల కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలన్నారు.

# అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలపై విచారణ చేపట్టండి

**• కేఎల్ యూనివర్సిటీని శాశ్వతంగా మూసివేసి పిల్లలకు వేరే యూనివర్సిటీలో అడ్మిషన్లు ఇవ్వాలి**



**రాజంపేట ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** అన్నమాచార్య యూనివర్సిటీ ఆత్మహత్యలకు నిలయంగా మారిందని ఇప్పటివరకు సుమారు 20 మంది పైగా విద్యార్థులు వివిధ కారణాలతో ఆత్మహత్యకు పాల్పడ్డారని వెంటనే ఈ ఆత్మహత్యలపై విచారణ చేపట్టాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల పార్లమెంటు ఇన్చార్జి పోతుకుంట రమేష్ నాయుడు డిమాండ్ చేశారు. రాజంపేట బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అన్నమాచార్య విశ్వవిద్యాలయం పరిసర ప్రాంతాల్లో గంజాయి, డ్రగ్స్ లాంటివి విచ్చలవిడిగా వినియోగం జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. మొన్న మొన్న చూస్తే కేఎల్ యూనివర్సిటీ కు సంబంధించి నాక్ అక్రిడేషన్ కోసం వచ్చిన కమిటీకి వారు లంచాలు ఇచ్చి ఏ విధంగా దొరికిపోయి వారందరూ ఈరోజు కేఎల్ యూనివర్సిటీ డైరెక్టర్లు ప్రిన్సిపాల్ లు ప్రొఫెసర్లు అందరూ అరెస్టయి జైల్లో ఊచలు లెక్కబెడుతున్నారని వివరించారు. విద్యావ్యవస్థ మీద గౌరవం లేని వాళ్ళు డబ్బులతో ఏమైనా చేయొచ్చని అటువంటి కేఎల్ యూనివర్సిటీని వెంటనే మూసివేసి ఈ మధ్యకాలంలో యూనివర్సిటీ హోదా వచ్చిన అన్ని కొత్త విశ్వవిద్యాలయాల పైన సమగ్ర విచారణ జరిపించాలని బిజెపి డిమాండ్ చేస్తుందని చెప్పారు. అదేవిధంగా ఆత్మహత్యలు చేసుకుని చనిపోయిన విద్యార్థుల కుటుంబాలను కళాశాల యాజమాన్యం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అన్ని ఇంజనీరింగ్ కళాశాలలో మౌలిక సదుపాయాలు యూజీసీ నిబంధనలు కనుకూలంగా ఫ్యాకల్టీని కళాశాలలో యాంటీ డ్రగ్ కమిటీని అన్ని ఏర్పాటు చేసి భవిష్యత్తు పిల్లల కన్నా మంచి వాతావరణం లో మంచి విద్యాబుద్ధులు భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ విశ్వవిద్యాలయం విషయం పై త్వరలో ఢిల్లీ కెళ్ళి హెచ్ఆర్డి మినిస్టర్ ని కలిసి ఫిర్యాదు చేయబోతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వివి రమణ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ,పట్టణ ప్రధాన కార్యదర్శి జీకే నాగరాజు ,తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రతకు ఆనవాళ్లు.. ఆ మూడు గ్రామాలు



**ఉరవకొండ ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** అపరిశుభ్రతకు ఆనవాళ్లుగా మూడు గ్రామాలు మారాయి. మండల పరిధిలోని నెరమెట్ల నింబగల్లు ఆమిద్యా ల మేజర్ గ్రామపంచాయతీలో పారిశుద్ధ్యం లోపించింది. పారిశుద్ధ్య మెరుగు చర్యలు చేపట్టడంలో ఆయా గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బంది చోద్యం చూస్తున్నారు. సీజనల్ వ్యాధులు ప్రభలే ఆస్కారం మెండుగా ఉంది. ఇటీవల వైద్య శాఖామాత్యులు సత్య కుమార్ యాదవ్ పారిశుధ్యం మెరుగు చర్యలు చేపట్టాలని బహిరంగ హెచ్చరికలు జారీ చేశారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం చర్యలు శూన్యం. గ్రామాల్లో ఈగలు, దోమలు వృద్ధి చెంది తద్వారా జ్వరాల బారిన పడాల్సి వస్తోందని ఆయా గ్రామాల ప్రజల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. ఏ ఒక్కరూ జ్వర బారిన పడ కూడదని అందుకు సిబ్బందే బాధ్యులని ఇటీవల మలేరియా యూనిట్ అధికారి సైతం ప్రకటనలు గుప్పించారు. ఇతను క్షేత్రస్థాయి పనితీరు తక్కువ. పత్రికల్లో మాత్రం బిల్డప్ ప్రకటనలు ఎక్కువ అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఉరవకొండ మేజర్ పంచాయతీలో సైతం మురుగు కాలువలు స్తంభించి దోమలు వృద్ధి చెందుతున్నాయి. శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లించి క్లోరినేషన్ చేయించిన పాపాన ఏనాడు పోలేదు. వైద్య సిబ్బందిని బెదిరించిన ఘటనలో మరేలియా యూనిట్ అధికారిపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసిన సంగతులు తెలిసిందే. పారిశుద్ధ్యం లోపించిన మేజర్ గ్రామపంచాయతీలో యుద్ధ ప్రాతిపదికన మెరుగు చర్యలు చేపట్టి గ్రామీణులు జ్వరాల బారిన పడకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కోరుతున్నారు.

# మహిళ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళ కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి...

**కరీంనగర్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరాభవన్ లో జరిగిన మహిళ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సుగుణ రెడ్డి మాట్లాడుతూ మహిళా కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు . మహిళా మెంబర్ షిప్ ఆధారంగానే మండల టౌన్ అధ్యక్షులుగా నియమించడం జరుగుతుందని తెలిపారు అదేవిధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారం చేయాలని పట్టభద్రుల ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఊటుకూరి నరేందర్ రెడ్డిని బారి మెజార్టీ తో గెలుపించాలని కోరారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ముఖ్య మహిళా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రకు మొండిచేయి చూపిన బిజెపి!

**• కార్మికులకు ఉరితాడుగా మారిన 'లేబర్ కోడ్' లపై పోరాటం తప్పదు**



**రేణిగుంట ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ కు మరొక మారు బిజెపి ప్రభుత్వం మొండిచేయి చూపిందని ఇప్పటికైనాతెలుగుదేశం కూటమి ప్రభుత్వానికి సిగ్గు ఉంటే.. బీహార్ రాష్ట్రం రాజకీయాలను చక్రం తిప్పుతున్న నితీష్ కుమార్ ను చూసి నేర్చుకోవాలని రేణిగుంట మండల వామపక్ష పార్టీ నాయకులు తులసి రాజన్, హరినాథ్ ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి కోత.. లేబర్ కోడ్ బిల్లు కు వ్యతిరేకంగా ఫిబ్రవరి 5న మండల కేంద్రాల్లో నిరసన తెలపాలని కార్మిక సంఘాలు వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా రేణిగుంట అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం - సిపిఐ పార్టీ నాయకులు కలిసి నిరసన ధర్నా చేపట్టారు. కార్మికులకు ఉరితాడుగా మారిన 'లేబర్ కోడ్' లపై కార్మికులు ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపు ఇచ్చారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్ర రాష్ట్రానికి అరాకొర నిధులు ఇచ్చి మొండి చేయి చూపిస్తుంటే తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నోరు ఎందుకు మెదపడం లేదని అప్పుల కోసం విదేశాల పర్యటన చేయడం కాదు బిజెపి తో పొత్తు విరమించుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాటం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రేణిగుంట శాఖ కార్యదర్శి కె. ఈశ్వరమ్మ, రూరల్ కార్యదర్శి సెల్వరాజ్, సీనియర్ నాయకులు దిలీప్ భాషా, కృష్ణ, మునిస్వామి, పద్మమ్మ, సిడబ్ల్యుసి హమాలి యూనియన్ సిఐటియు నాయకులు శివ, నాగూర్ భాష, విజయ్, ఆశీర్వాదం, రమణయ్య సిపిఐ పార్టీ నాయకులు తులసి రాజన్, సిపిఎం పార్టీ నాయకులు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ విలన్ డైలాగులు చెబుతున్నాడు

**• బిజెపి ప్రభుత్వ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**



**కడప ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** బిజెపి విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మరోమారు ప్రతిపక్ష నేత మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై సీరియస్ కామెంట్ చేశారు. వైఎస్ జగన్ 2.0 పై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కౌంటర్ స్టేట్మెంట్ ఇచ్చారు. నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు సుబ్బారెడ్డి తో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రతిపక్ష హోదా కోల్పోయిన వ్యక్తి జగన్ రెడ్డి అన్నారు. ముప్పై ఏళ్ల పాటు పాలన జగన్ అంటూ మళ్లీ పాత రాగమే చెబుతున్నాడని, ఆయన 30 ఏళ్లు అధికారంలో ఉంటే తాము మూడు తరాలు అధికారంలో ఉంటామని ఎద్దేవా చేశారు. జగన్ కు ఒకరికే దేవుని ఆశీస్సులు లేవని ఈ భూమి మీద అందరికీ ఉందని చివరకు చీమకు దోమ కూడా ఉందని ఆదినారాయణ రెడ్డి సీరియస్ కామెంట్ చేశారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి విజయం సాధించ బోతోందన్నారు. కూటమి అభివృద్ధితో జగన్ కు గుండు కొట్టడం ఖాయం యన్నారు. జగన్ను రాజకీయాల నుంచి ఖాళీ చేస్తామన్నారు. సొంత తమ్ముడు ముద్దాయి అని తెలిసినా జగన్ బయటకు చెప్పలేదని, కర్నూలు లో అవినాష్ అరెస్ట్ అప్పటి పోలీసులను అడ్డుపెట్టుకుని ఆపాడని విమర్శించారు. జగన్ మొదలు క్రింది స్థాయి కార్యకర్త వరకు వైసిపి అంతా వ్యాపారమేనని తాము ప్రజల కోసం పనిచేస్తున్నామని ఆదినారాయణ రెడ్డి అన్నారు. 8నెలల క్రిందటి వరకు జగనే ముఖ్యమంత్రిగా ఉన్న సొంత నియోజకవర్గమైన పులివెందులలో నీటి సమస్య కూడా పరిష్కరించలేక పోయారని మొన్నటి డిఆర్సి సమావేశంలో పులివెందల నీటి సమస్య చర్చకు వచ్చిందన్నారు. పది వేల కోట్లతో కడప స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు ఆదినారాయణ రెడ్డి చెప్పారు. బిజెపి, జనసేన టిడిపి.. మూడు పార్టీలు ఏకం అయ్యామని జగన్ ను ఏకాకి చేస్తామన్నారు. జల జీవన్ మిషన్ ద్వారా 450 కోట్లు తీసుకు వస్తున్నామన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో అసంఘిక కార్యకలాపాలు పెరిగిపోయాయని వాటిని నియంత్రించాలంటూ అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ నాయుడు జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకి రాసిన లేఖ పై ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఎంపీ సీఎం రమేష్ లేఖ సినిమా స్క్రిప్ట్ ని కొట్టి పడేశారు. అనకాపల్లిలో ఉండాల్సిన సీఎం రమేష్ కు జమ్మలమడుగులో ఏం పని అంటూ ప్రశ్నించారు. పొద్దుపోక లేక రాశారని ఆ లేఖ వలన ఒరిగిందేమీ లేదన్నారు. బిజెపిలో తమ మధ్య విభేదాలు ఉన్నాయా అని ప్రశ్నించగా విభేదాలు లేవు బేదులు రావు అంటూ ఆదినారాయణ రెడ్డి నిదుర ప్రశ్నించారు.

# బెజ్జెంక్కి పోలీస్ స్టేషన్‌కు వాటర్ డిస్పెన్సర్ బహుకరణ

**కరీంనగర్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో తోటపల్లికి చెందిన సిందిరి లక్ష్మణ్ తోటపల్లి రిజర్వాయర్ నుండి వెళ్లే కాలువను దాటుతూ అందు లో పడి చనిపోగా అతని యొక్క మృతదేహాన్ని గుర్తించడంలో పోలీసుల యొక్క సహకారానికి గుర్తుగా లక్ష్మణ్ యొక్క కుమారుడు శ్రవణ్ కుమార్ తన తండ్రి యొక్క జ్ఞాపకార్థం బెజ్జంకి పోలీస్ స్టేషన్ కు వాటర్ డిస్పెన్సర్ అందించాడు. ఇట్టి వాటర్ డిస్పెన్సర్ను సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను గారు ప్రారంభించారు. సీఐ గారు శ్రవణ్ కుమార్ ను శాలువాతో సన్మానించారు. ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయ కులు పోచయ్య ముదిరాజ్ ఇతర నాయకులు పాల్గొన్నారు.



# కార్పొరేషన్ అధికారుల అత్యుత్సాహం



**కడప 06(తెలుగు - వెలుగు):** కడప నగర కార్పొరేషన్ అధికారు ల ద్యేయమంతా ఎస్సిలకు చెందిన ఆస్తులను కూల్చడమే పనిగా పెట్టు కున్నారా అంటూ 26వ డివిజన్ వైసిపి డివిజన్ ఇంచార్జ్ చిగురుపాటి త్యాగరాజు అధికారులపై ఆగ్రహం వ్యక్తంచేశారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప నగరంలోని వైస్సార్సీపీ కార్పొరేటర్ నాగమణి భర్త త్యాగరాజు ఎస్సి సామాజిక వర్గాని కి చెందిన వ్యక్తుల మినరల్ వాటర్ ప్లాంట్ ను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చేందుకు వచ్చిన కార్పొరేషన్ అధికారులను అడ్డుకున్నారు. మాకు అన్ని రకాల పట్టాలు ఉన్నప్పటికీ కోర్టు లో విచారణ ఉందని, ఎలాంటి నోటీసు ఇవ్వకుండా ఎలా కూల్చడానికి వస్తారని నిలదీయడం తో వారు వెనుదిరగాల్సి వెళ్లారు. కడప నగర మేయర్ సురేష్ బాబు సోషల్ వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ పులి సునీల్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ మెంబర్ పాక సురేష్, కిరణ్, శివకోటి రెడ్డి మల్లికార్జున, కే బాబు, షఫీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్‌కి ఘన సన్మానం



**చిట్యాల, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** చిట్యాల మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతిగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చే జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి ఆధ్వర్యంలో టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ చిట్యాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తు రెండుసార్లు బేస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న గోల్కొండ బిక్షపతిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి, పిల్లల ఉన్నత శిఖరాల అవరోధానికి దోహదపడుతున్న ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతికి పేరెంట్స్ కమిటీ మెంబర్స్ 'మీకు రుణపడి ఉంటామంటూ' కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మెంబర్స్ మారపల్లి మల్లేష్, కన్నూరి రమేష్, కొలుగురీ సదానందం, సుంకరపల్లి భాస్కర్, దండ్రే రమేష్, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం... ఒకరు మృతి

**వెల్గటూర్, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్ల కోట వద్ద జగిత్యాల రాజారాం పల్లి రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమా దంలో చీకటి వెంకటేష్ అనే వ్యక్తి మృతి చెందారు. జగిత్యాల వైపు వెళ్తున్న టి ఎస్ 02 యుఈ 0610 అనే నంబర్ గల టిప్పర్ రాజారాం పల్లి వైపు బైక్ పై వెళ్తున్న వ్యక్తిని వేగంగా ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుంచి రోడ్డు పై పడిన వ్యక్తి పై నుంచి టిప్పర్ వెళ్ళటంతో తల మొండెం వేర్వేరు కాగా ప్రమాద స్థలం భయంకరంగా మారింది. ప్రమాదానికి గురైన వ్యక్తి రాజారాంపల్లిలోని ఓ పెట్రోల్ పంపు లో పని చేస్తారని సమాచారం కాగా కుటుంబ సభ్యులు ఘటనా స్థలికి రాకముందే డెడ్ బాడీని ఎందుకు ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులు రోడ్డుపై ఆందోళన దిగటం విశేషం. ప్రమా దం ఎలా జరిగిందనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న వెల్గటూర్ రక్షక బటాధికారి ఉమా సాగర్ ఘటన స్థలానికి వెళ్లి డెడ్ బాడీని పోస్ట్ మార్టం కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** కరీంనగర్ మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఎదుర్కొల్ల ఉత్సవ సేవలో, గజవాహన అశ్వవాహనసేవలో పాల్గొన్న సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, యెలగందుల అశోక్ సేట్ ABK ట్రేడర్స్, డాక్టర్ యెలగందుల శ్రీనివాస్ ఎంఎస్, వాసుదేవ హాస్పిటల్ కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు.

# తాటికల్లు దివ్య ఔషధంగా.. కల్పదరువుగా భావిస్తారు..



**పరకాల, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** గ్రామాల్లో ఉన్నవారు తాటికల్లుని దివ్య ఔషధంగా భావిస్తారు. ఎందుకంటే ఇందులో విటమిన్లు, ఖనిజ లవణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. అందుకే పూర్వీకులు తాటిచెట్టుని కల్పవృక్షంగా భావించేవారు. ప్రతి ఆరోగ్య సమస్యకి కల్లు ద్వారానే పరిష్కారం వెతుక్కునేవారు. కల్లు ఆరోగ్యానికి మేలు చేస్తుందని ఎన్నో పరిశోధనల్లో తేలింది. కానీ ఏదైనా అతిగా సేవిస్తే ప్రమాదమే ఈ షరతు తాటికల్లుకి కూడా వర్తిస్తుంది. అయితే తాటికల్లుని ఎప్పుడు తాగాలి. ఏ సమయంలో తాగితే మంచిదో అనేక విషయాలు తెలుసుకుందాం.. అప్పుడే చెట్టు నుంచి తీసిన తాటికల్లు తాగితే అందులో ఉన్న ఓ సూక్ష్మజీవి మానవుని కడుపులో ఉన్న క్యాన్సర్ కారకాన్ని నాశనం చేస్తుందని ఆయుర్వేద నిపుణులు సూచిస్తున్నారు. చెట్టు నుంచి తీయగానే తాగితే ఈ ఫలితాలు అందుతాయి. కొన్ని గంటలు తర్వాత తాగితే అది పులిసిపోయి ఆల్కహాల్‌గా మారిపోతుంది. దాన్ని తాగితే ఆరోగ్యానికి హానికరం. అందుచేత చెట్టు నుంచి తీసిన కల్లునే తాగాలని ఆయుర్వేద నిపుణులు చెబుతారు. తాటికల్లు మానవ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. డయేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులకు కారణం అయ్యే వైరస్‌కు తాటికల్లు యాంటిబయాటిక్‌గా పనిచేస్తుందనేది అక్షర సత్యం. నగరాలు, పట్టణాలలో నివసించే ప్రజలు ప్రతిరోజు మసాల ఆహారాలు, జంక్ ఫుడ్స్ వంటివి తీసుకుంటారు. దీంతో



ఉదర సమస్యలతో బాధపడుతారు. అలాంటి వారికి కల్లు ఒక దివ్య ఔషధమని చెప్పవచ్చు. కల్లులో ఉండే గుణాలు కడుపుని క్లీన్ చేస్తాయి. అందుకే చాలామంది ఒక్కసారైనా కల్లు తాగాలని అనుకుంటారు. తాటిచెట్టు ఒక్క కల్లు మాత్రమే కాదు చాలా అవసరాలకి ఉపయోగ పడుతుంది. తాటాకులతో గుడిసెలు వేసుకుంటారు. చాపలు, బుట్టలు, సంచులు, విసనకర్రలు, టోపీలు, గొడుగులు తయారు చేసుకుంటారు. తాటిచెట్టు కలప కూడా గట్టిగా ఉంటుంది. ఇల్లు కట్టుకోవడంలో దూలాలుగా, స్తంభాలుగా ఉపయోగపడుతుంది. ఇలా యుగాల నుండి తాటికల్లు అమృతమై విరాజిల్లుతోంది.

## బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న ప్రిన్సిపాల్‌కి ఘన సన్మానం



**చిట్యాల, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** చిట్యాల మండల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతిగణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ చే జిల్లా బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును అందుకోవటం జరిగింది. ఈ సందర్భంగా పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు సంగి రవి ఆధ్వర్యంలో టీజీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ చిట్యాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తు రెండుసార్లు బేస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న గోల్కొండ బిక్షపతిని సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల్ని కంటికి రెప్పలా కాపాడుకుంటూ, ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి, పిల్లల ఉన్నత శిఖరాల అవరోధానికి దోహదపడుతున్న ప్రిన్సిపాల్ గోల్కొండ బిక్షపతికి పేరెంట్స్ కమిటీ మెంబర్స్ 'మీకు రుణపడి ఉంటామంటూ' కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ మెంబర్స్ మారపల్లి మల్లేష్, కన్నూరి రమేష్, కొలుగురీ సదానందం, సుంకరపల్లి భాస్కర్, దండ్రే రమేష్, సుంకరపల్లి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణలో అందరి భాగస్వామ్యం అవసరం

- వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ ఎన్ రవి

**హనుమకొండ,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** సమాజంలో పోలీసు, ఇతర ప్రభుత్వ శాఖలు బాలల సంరక్షణ కొరకు, వారి హక్కుల పరిరక్షణ కోసం అందరి భాగస్వామ్యం అవసరమని వరంగల్ పోలీస్ కమిషనరేట్ అడిషనల్ డీసీపీ ఎన్ రవి అన్నారు. గురువారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జనవరి మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ 11 కార్యక్రమం పై బాలల సంరక్షణ అనే అంశంపై సమీక్ష సమావేశం పోలీస్, ఇతర ప్రభుత్వ శాఖలు, ఎన్జీవోల ప్రతినిధులతో హనుమకొండలోని అస్మాంత భవన్ నందు యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ వరంగల్ వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఎఫ్ఎంఎం సాంఘిక సేవ సంస్థ సంయుక్తంగా సమీక్ష సమావేశమును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎన్ రవి మాట్లాడుతూ... బాలలను వారి అమాయకత్వాన్ని పేదరికాన్ని ఆసరా చేసుకుని కొందరు స్వార్ధపరులు వాళ్ళని బాల కార్మికులుగా మార్చుతున్నారని అంతేగాక వాళ్లను వేధింపులకు గురి చేస్తున్నారని బాలల హక్కుల పరిరక్షణలో బాలల హక్కుల ఉల్లంఘనకు పాల్పడిన వ్యక్తులపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మరియు దీనికి అందరి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. జనవరి2025 మాసంలో నిర్వహించిన ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో అందరూ ఐక్యంగా, సమన్వయంగా మంచి ఫలితాలు సాధించారని దీని ద్వారా 162 మంది పిల్లల్ని రెస్క్యూ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు అయితే ఇంకా బాల కార్మికులను ఆయా సంస్థలలో, ఆయా పని పని ప్రదేశాలలో నియమించు కుంటున్నారని ఎవరైనా 18 సంవత్సరాల లోపు బాలలను పనిలో పెట్టుకున్నట్లయితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని అవసరమైతే పోలీసు కేసులతో పాటు వారిని బైండోవర్ చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేగాక బాలల సంరక్షణ విషయంలో పోలీస్ కమిషనర్ సహకారంతో ప్రతి పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ఓ స్థాయి అధికారి ఆధ్వర్యంలో ఇతర ప్రభుత్వ శాఖలు మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఒక కమిటీని ఏర్పాటు



చేసి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆయా గ్రామాలలో బాలల సంరక్షణ కొరకు అందరు కలిసి పనిచేయడానికి ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు మరియు జిల్లాలో డ్రగ్స్, గంజాయి లాంటి వాటి బారిన బాలలు పడకుండా ఉండడానికి జిల్లా స్థాయిలో వివిధ శాఖల అధికారులతో డ్రగ్స్ వ్యతిరేకంగా కమిటీని ఏర్పాటు చేసి పూర్తిగా అరికట్టే చర్యలు తీసుకుంటామని సూచించారు. ఈ కార్యక్రమంలో జనవరి మంత్ ఆపరేషన్ స్మైల్ సాధించిన ఫలితాలను రానున్న రోజులలో బాలల సంరక్షణ కొరకు ఆచరించాల్సిన అంశాలను యాంటీ హ్యూమన్ట్రాఫిక్ యూనిట్ ఇన్స్పెక్టర్ పి వెంకన్న పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో వే ఫార్వర్డ్ అండ్ చైల్డ్ ప్రొడక్షన్ అంశం పైన పూర్తిస్థాయి ప్రణాళికలు నిర్వహించుకోవడానికి చర్చ జరిగిన అనంతర వరంగల్ హనుమకొండ, జనగాం జిల్లాలలో బాలల సంరక్షణ కొరకు అందరము కలిసి సమన్వయంగా పనిచేస్తామని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన హనుమకొండ జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ.. చైల్డ్ లేబర్, డ్రాపోర్ట్స్ పిల్లల కొరకు ప్రత్యేకమైన కార్యక్రమాలు రూపొందిస్తున్నామని అంతేకాకుండా భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా 100 రోజులు వివిధ వర్గాలతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా సంక్షేమ అధికారి రాజమణి హాజరై మాట్లాడుతూ.. బాలల సంరక్షణలో తల్లిదండ్రుల పాత్రతో పాటు సమాజ బాధ్యత కూడా ఉంటుందని, కాబట్టి సమాజంలో అన్ని వర్గాలకు బాలల సంరక్షణ విభాగం, చైల్డ్ లైన్, బిఆర్ బి శాఖలు అన్ని కలిసి పనిచేసేలా చొరవ చూపుతామని తెలిపారు. ఈ



సందర్భంగా వరంగల్ హనుమకొండ జనగాం జిల్లాల నుండి ఎంపిక చేయబడిన పోలీసు, ఇతర శాఖల అధికారులకు ఎన్జీవో ప్రతినిధులకు బాలల సంరక్షణ కృషి చేసినందుకు గాను **అడిషనల్ డీసీపీ,ఎన్ రవి, ఇతర అధికారులు ప్రశంసా పత్రాలను అందజేత...** ఈ కార్యక్రమం లో ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ఎర్ర శ్రీకాంత్ కార్యక్రమ సమన్వయకర్తగా హరించగా హనుమకొండ, వరంగల్ జనగాం జిల్లాల బాలల సంక్షేమ సమితి చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చంద్రరావు, కే వసుద, ఉప్పలయ్య, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ హనుమకొండ వరంగల్ జనగామ జిల్లాల సభ్యులు పి సుధాకర్,కే దామోదర్, రాజేంద్రప్రసాద్ రామలీల సుజాత, డాక్టర్ మధు, సహిదా, శ్రీలత తదితరులతో పాటు హనుమకొండ, వరంగల్ జనగాం జిల్లా బాలల సంక్షేమ అధికారులు %బా%.ప్రవీణ్ కుమార్ శ్రీదేవి, రవికాంత్ హనుమకొండ బాల రక్ష భవన్ కోఆర్డినేటర్ అవంతి, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్లు కే భాస్కర్, శ్వేత, రవికుమార్ తదితరులతో పాటు 9 డివిజన్ కేంద్రాల నుండిపోలీసు సిబ్బంది, ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు మేనేజర్ అజయ్ కుమార్,ఫీల్డ్ క్యానిటరీ సుదర్శన్ అండ్ హ్యూమన్ ట్రాఫిక్ యూనిట్ విభాగం ఎస్సై ఫిలిప్స్, సిబ్బంది భాగ్యలక్ష్మి, సంయుద్దీన్, శ్రీనివాస్, రామారావు కార్మిక శాఖ నుండి సహాయ కార్మిక అధికారులు చాణక్య ,వినోద్ కుమార్, రాజకుమారి, రజిత తదితరులతో పాటు సుమారు 130 మంది వివిధ శాఖల అధికారులు పోలీసు సిబ్బంది మై ఛాయిసెస్ ఫౌండేషన్ రాష్ట్ర కోఆర్డినేటర్ క్రాంతి, షేర్, స్కోప్, డాన్ బాస్కో ఎన్జీవో డైరెక్టర్ ఫాదర్ కోషితామస్, తదితరులతో పాటు సుమారు 140 మంది పాల్గొనడం జరిగింది.

## ఘోర రోడ్డు ప్రమాదం... ఒకరు మృతి



**వెల్గటూర్, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్ల కోట వద్ద జగిత్యాల రాజారాం పల్లి రహదారిపై గురువారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమా దంలో చీకటి వెంకటేష్ అనే వ్యక్తి మృతి చెందారు. జగిత్యాల వైపు వెళ్తున్న టి ఎస్ 02 యుఈ 0610 అనే నంబర్ గల టిప్పర్ రాజారాం పల్లి వైపు బైక్ పై వెళ్తున్న వ్యక్తిని వేగంగా ఢీకొట్టింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్ పై నుంచి రోడ్డు పై పడిన వ్యక్తి పై నుంచి టిప్పర్ వెళ్ళటంతో తల మొండెం వేర్వేరు కాగా ప్రమాద స్థలం భయంకరంగా మారింది. ప్రమాదానికి గురైన వ్యక్తి రాజారాంపల్లిలోని ఓ పెట్రోల్ పంపు లో పని చేస్తారని సమాచారం కాగా కుటుంబ సభ్యులు ఘటనా స్థలికి రాకముందే డెడ్ బాడీని ఎందుకు ఆసుపత్రికి తరలించాలని కుటుంబ సభ్యులు రోడ్డుపై ఆందోళన దిగటం విశేషం. ప్రమా దం ఎలా జరిగిందనే పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. సమాచారం అందుకున్న వెల్గటూర్ రక్షక బటాధికారి ఉమా సాగర్ ఘటన స్థలానికి వెళ్లి డెడ్ బాడీని పోస్ట్ మార్టం కోసం జగిత్యాల ఆసుపత్రికి తరలించి పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**కరీంనగర్ టౌన్,ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** కరీంనగర్ మార్కెట్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలలో ఈ రోజు ఎదుర్కొల్ల ఉత్సవ సేవలో, గజవాహన అశ్వవాహనసేవలో పాల్గొన్న సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, యెలగందుల అశోక్ సేట్ ABK ట్రేడర్స్, డాక్టర్ యెలగందుల శ్రీనివాస్ ఎంఎస్, వాసుదేవ హాస్పిటల్ కరీంనగర్ తదితరులు పాల్గొన్నారు.



# డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం



**హనుమకొండ, ఫిబ్రవరి 06(తెలుగు - వెలుగు):** వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో గురువారం తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి



కొత్త పంట రుణాలు అదే విధంగా చూడాలని సూచించారు. అదే విధంగా అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లు గా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలన్నారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని, ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓ ని ఆదేశించారు. సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. IRAC నామ్స్ కి లోబడి 31.03.2025 సంవత్సరానికి గాను నిరార్థక ఋణాలుగా వర్గీకరించబడిన మొండీ బకాయిలను 2% కి మించకుండా రికవరీ చేయాలనీ మేనేజర్లను ఆదేశించడం జరిగింది. NPA 2% లోబడి టర్నోవర్ రూ. 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు. తదుపరి జరగబోయే నాబార్డ్ వారి సమీక్ష నందు కూడా మన బ్యాంక్ A ర్యాంకు అవార్డు గా పొందడానికి అందరూ ఆర్బీఐ నాబార్డ్ వారి ఆదేశాలను పటిస్తూ బ్యాంక్ అబివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి, బోడ రాజు,గంప శ్రవంతి,కృష్ణ మోహన్, డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో కూడా మాదిగలకు రిజర్వేషన్లు దక్కాలి !



ఎస్సీ వర్గీకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికి, ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందనడంలో సందేహం లేదు. ఇదో చారిత్రక నిర్ణయంగానే చూడాలి. అయితే కేవలం ఉద్యోగాల్లో మాత్రమే గాకుండా ప్రధమంగా రాజకీయ రిజర్వేషన్లు దక్కాలి. అది కూడా ఎల్లకాలం ఒకే కుటుంబానికి ఎస్సీ రిజర్వేషన్లు దక్కరాదు. అంతేగాకుండా ఒకే కుటుంబం రిజర్వేషన్లు తన్నుకుపోవడం కూడా సరికాదు. నిజానికి నిజమైన ఉద్యమం ఇక్కడే మొదలు కావాలి. మందకృష్ణ వీలయితే రాజకీయ ఉద్యమం మొదలు పెట్టాలి. రాజకీయ పదవుల్లో రిజర్వేషన్లు రావాలన్న నినాదం ఎత్తుకోవాలి. తెలంగాణలో తీసుకుంటే కాకాగా పేరున్న వెంకటస్వామి కుటుంబమే మూడు రాజకీయ పదవులు పొందింది. ఇదో రకంగా రిజర్వేషన్లను అపహాస్యంచేయడమే. ఇది ఒకక ఎస్సీల్లోనే కాదు..అన్ని స్థానాల్లో కుటుంబానికి ఒక్కటే సీటు అన్న నినాదం రావాలి. నినాదం కాస్తా రాజ్యాంగ నిర్ణయం కావాలి. కేంద్రంలోసోనియా కుటుంబంలో మూడు పదవులు అంటే ముగ్గురు ఎంపిలుగా ఉన్నారు. తెలంగాణలోనే కెసిఆర్ కుటుంలో నలుగురై దుగురు, చంద్రబాబు కుటుంబంలో నలుగురైదుగురు ఉంటున్నారు. ఓవైసీ కుటుంబంలో ఇద్దరు అన్నదమ్ముల్లో ఇద్దరికిద్దరు జీవితాంతం ఎంపిగా, ఎమ్మెల్యేగా ఉంటున్నారు. ఇలాంటి వాటిపై ఆంక్షలు ఉండాలి. ఒకే కుటుంబ మూలాలు ఉన్న వారికి ఒక్కటే సీటు అన్న రాజ్యాంగ నిర్ణయం రావాలి. ఒక్కరు రెండు పర్యాయాలకు మించి రాజకీయ పదవులు పొందకుండా చూడాలి. ఎస్సీవర్గీకరణ నేపథ్యంలో ప్రజలంతా ఇలాంటి పోరాటాలు చేయాలి. వేల ఏళ్లుగా షెడ్యూల్డ్ కులాలు అట్టడుగు స్థాయిలో ఉంటున్నారు. వీరంతా వేల సంవత్సరాలనుంచి సామాజిక హక్కులు దక్కకుండా అస్పృశ్యత, అంటరాని తనాన్ని అనుభవించారు.వారికి రాజకీయంగా కూడా పదవులు గట్టిగా దక్కడం లేదు. దక్షినా బిచ్చం మాదిరిగా వేస్తున్నారు. రిజర్వేషన్లు ఉండబట్టి వీరంతా అక్కడక్కడా కొంత ప్రాతినిధ్యం పొందుతున్నారు. రాజ్యాంగంలో15 శాతం రిజర్వేషన్లు కల్పించారు. అయితే ఈ రిజర్వేషన్లు కూడా కొందరికే దక్కుతు న్నాయి. ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ కారణంగా కొంత మెరుగు పడవచ్చు. మాదిగ ఉపకులాల్లో మరీ అధ్వాన్నంగా ఉన్న వారెందరో ఉన్నారు. షెడ్యూల్డ్ కులాల్లో (ఎస్సి)59 ఉపకులాలు ఉన్నాయని లెక్కలు చెబుతున్నాయి. అయితే ఇందులో ప్రధానంగా ఉన్న కులాలు మాదిగ, మాలలు. ఇందులోనూ మాలలే ఎక్కువ శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. జనాభాపరంగా అత్యధికంగా ఉన్నప్పటికీ సామాజికంగా బాగా వెనుకబడ్డ కులం మాదిగ వర్గం మాత్రమే. మాదిగ కులంలోనూ ఇంకా అట్టడుగు స్థాయికి చెందిన డక్కలి వంటి వారు ఉన్నారు. మెజారిటీ జనాభా గల మాదిగ కులానికి రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లలో తగిన వాటా దక్కకపోవడమే కారణంగానే మందకృష్ణ ఉద్యమించాల్సి వచ్చింది. కానీ రాజకీయాలు పెత్తందార్లు, ఉన్నత వర్గాల చేతుల్లో ఉన్న కారణంగా మాదిగల రిజర్వేషన్ పోరాటం మూడు దశాబ్దాలుగా కొనసాగింది. వీరి మధ్య అసమానతల నేపథ్యంలో మాల, మాదిగల మధ్య వైరుధ్యం పెరిగింది. అందుకే తమజాతికి న్యాయం జరగాలన్న పట్టుదలతో మంద కృష్ణమాదిగ నేతృత్వంలో 1994న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడింది. దీని ఆధ్వర్యంలో ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణ ఉద్యమం మొదలైంది. దీంతో అనాటి ఉమ్మడి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 1996లో వర్గీకరణ అంశంపై జస్టిస్ పి.రామచంద్ర రాజు కమిషన్ నియమించారు. ఈ కమిషన్ షెడ్యూల్డ్ కులాల్ని వెనకబాటుతనం ఆధారంగా ఎ, బి, సి, డిలుగా వర్గీకరణ చేయాలనీ సిఫార్సు చేసింది. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాల్లో వర్తింప చేయాలని సూచించింది. ఈ కమిషన్ నివేదిక మేరకు 2000 నుంచి అమలు పరిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సి ఉప వర్గీకరణను సుప్రీంకోర్టులో సవాల్ చేయడంతో 2004లో కొట్టివేశారు. దీంతో మాదిగ ఉప కులాలు నిరసన వ్యక్తం చేసి, వర్గీకరణ చట్టబద్ధతకై కేంద్రంపై ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో అప్పటి కేంద్ర ప్రభుత్వం 2007లో ఉషా మెహ్రా కమిషన్‌ను నియమించినది. ఈ కమిషన్ కూడా రిజర్వేషన్ల వర్గీకరణ అవసరమని నొక్కి చెప్పింది. కానీ ప్రభుత్వాలు ఓట్ల రాజకీయం కోసం ఇన్నాళ్లు దాటవేశారు. అయినా చివరకు పోరాటానికి గుర్తింపు దక్కింది. సుప్రీంకోర్టు కూడా ఈ విషయంలో వాస్తవాలు గుర్తించి వర్గీకరణకు ఆమోదం ఇచ్చింది. సుప్రీం కోర్టు తీర్పులో ఎస్సి కులాల్లో ఎక్కువ, తక్కువలున్నాయని దేశం గుర్తించింది. సామాజిక, ఆర్థిక స్థితిగతుల గణాంకాలు సేకరించి, వాటి ఆధారంగా ఉపవర్గీకరణ చేయాలనీ స్పష్టం చేసింది. మాదిగలు కన్నా తక్కువ సంఖ్యా బలం ఉన్న మాలల ఇంతకాలం రిజర్వేషన్‌లను అనుభవించారు. ఎస్సి వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అధ్యయనం చేసిన తెలంగాణ ప్రభుత్వం , తీర్పును అమలు చేసేందుకు అసెంబ్లీ వేదికగా చర్చించి ఆమోదించడం శుభపరిణామం. ఈ క్రమంలో వీరికి రాజకీయంగా కూడా రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాలు తెలంగాణను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాల్సి ఉంది. కేంద్రం కూడా రాజకీయ రిజర్వేషన్లలో వీరి వాటాను గుర్తించి రాజ్యాంగ సవరణలు చేస్తే మరీమంచిది. పనిలో పనిగా రాజకీయ రిజర్వేషన్లలో మార్పులు తీసుకుని రావాల్సిన ఆగత్యం గుర్తించాలి. ఎస్సి రిజర్వేషన్ వర్గీకరణతోనే దళితుల్లో సామాజిక న్యాయం సాధ్యం కాదు. దీన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలి. అన్ని రంగాలలో వీరిని ముందుకు తీసుకువెళ్లాలి. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం ఆమోదించిన ఎస్సి వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయాల్లో కూడా వీరికి ప్రాధాన్యం దక్కేలా చేయాలి. ప్రభుత్వ పథకాలలో,కార్పొరేషన్ లోన్లలో కూడా ప్రాధాన్యం ఇవ్వాలి. జనాభా దామాషా, వెనుకబాటు ఆధారంగా జరుగుతున్న ఈ ఎస్సి వర్గీకరణను రాజకీయాల్లో కూడా దక్కినప్పుడే సంపూర్ణంగా న్యాయం చేకూరగలదు.

# ప్రతీకారేచ్ఛలో మావోయిస్టులు



- సామాన్య గిరిజనులపై దాడులు
- ఇన్‌ఫార్మర్ నెపంతో వరుసగా హత్యలు

**రాయపూర్,ఫిబ్రవరి6:** గత కొన్ని నెలలుగా తగులుతున్న ఎదురు దెబ్బలకు మావోయిస్టులు పూర్తిగా ఆత్మరక్షణలో పడిపోయారా అన్న అనుమానం కలుగుతోంది. తమ అనుపానాలు పోలీసులకు ఎలా చేరుతున్నాయన్న కక్షలో అనుమానం ఉన్న వారిని మట్టుపెడుతున్నారు. ఇది వారిలో ఫ్రస్టేషన్‌కు కారణంగా చెప్పుకోవాలి. ఒక విధంగా చెప్పాలంటే ఏం చేయాలో అర్థంకాని స్థితిలోకి వెళ్లిపోయారు. ఈ క్రమంలో గత కొన్ని నెలలుగా సామాన్యులపై కసి తీర్చుకుంటున్నారు. వరుస ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు పదుల సంఖ్యలో మృతి చెందుతున్నారు. దీనికి దళాల సమాచారం పోలీస్‌లకు లీక్ కావడమే కారణమని మావోయిస్టులు భావిస్తున్నారు. అందుకే ఇలా ఊళ్లపై పడి హత్యలకు పాల్పడుతున్నారు. ఈ భయంతోనైనా ప్రజలు తమ సమాచారాన్ని పోలీసులకు ఇవ్వకుండా ఉంటారని అనుకుం టున్నారు. మావోయిస్టుల ఇన్‌ఫర్మేషన్ పోలీసులకు అందిస్తు న్నారని అనుమానిస్తున్నారు. అందుకే అనుమానం ఉన్న వారంద ర్నీ కాల్చి చంపుతు న్నారు. తాజాగా మావోయిస్టులు మరోసారి ఇన్‌ఫార్మర్ నెపంతో ఇద్దరు గిరిజనులను హతమార్చారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలోని టార్రెమ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ దుర్ఘటన జరిగింది. తమ వారిని చంపేందుకు వీళ్లు సహకరిస్తున్నారని మావోయిస్టులు ఈ హత్యలకు తెగపడ్డారు. తలాబ్ పారా బుడ్డి ప్రాంతంలో నివాసముండే కరమ్ రాజు (32), మద్వి మున్నా (27) అనే ఇద్దరు గిరిజనులను హత్య చేశారు. వీళ్లే తమ పార్టీకి చెందిన నేతలు ఉండే ప్రాంతాల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారనే నెపంతో ఈ దురాఘతానికి పాల్పడ్డారు. మద్వి మున్నా, కరమ్ రాజు ఇళ్లలోకి అర్ధరాత్రి చొరబడి మావోయిస్టులు పదునైన ఆయుద్ధాలతో అతి కిరతకంగా గొంతు కోసి హత్య చేశారు. కుటుంబం సభ్యుల ముందే మావోయిస్టులు ఈ దారుణానికి పాల్పడ్డారు. తమ వారికి ఏ పాపం తెలియదు వదిలి పెట్టాలని వేడుకున్నా విడిచిపెట్టలేదు. వారు కాళ్లావేళ్ల పడినా కనికరించలేదు. రెండు హత్యలు చేసిన తర్వాత మావోయిస్టులు స్పాట్‌లో లేఖలు విడిచి పెట్టి వెళ్లారు. ఈ ఘటనతో బీజాపూర్ ఏజెన్సీ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గిరిజనుల హత్యను పోలీసులు కూడా ధృవీకరించారు. ఘటనపై టార్రెమ్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజుల వ్యవది లోనే మావోయిస్టులు పోలీస్ ఇన్ ఫార్మర్ నెపంతో ముగ్గురిని హత్య చేశారు. ఆదివారం తెల్లవారు జామున మహారాష్ట్ర గడ్చిరోలి జిల్లా బహదూర్ ఘాట్ తాలుకలో మాజీ ఎంపిటీసీ మాడవ్వి (45) ని ఇలానే దారుణంగా హత్య చేశారు మావోయి స్టులు. పోలీస్ ఇన్ ఫార్మర్‌గా మారి దళాల సమాచారాన్ని పోలీస్‌కు అందిస్తున్నారని నెపంతో మాడవ్వి చితక బాది హత్య చేశారు. వరుస ఘటనలతో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర దండకారణ్యంలో గిరిజన గూడేలు భయంతో వణికి పోతున్నాయి.

# ఆగని ఆకలి కేకలు



ప్రపంచ ఆహార దినోత్సవ సందర్భంగా 15 -అక్టోబర్, - 2024న ప్రచురించిన ఆక్స్‌ఫామ్ కొత్త నివేదిక ప్రపంచ దేశాల్లో కరువు, ఆహార కొరత, యుద్ధ ఘర్షణల వల్ల సంభవించిన ఆకలి మరణాల గురించిన వివరాలు తెలియచేసింది. దాని నివేదిక ప్రకారం వెనకబడిన దేశాల్లో ముఖ్యంగా ఆఫ్రికా, ఆసియా దేశాల్లో ఆకలి మరణాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ దేశాల సహజ సంపదలను సామ్రాజ్యవాదులు, బహుళ జాతి సంస్థలు దోచుకుపోవటమే అందుకు కారణంగా ఉంది. 2024-25 లో ప్రపంచంలో ఆకలి వివరాలు ప్రకారం ప్రతి రోజు 73 కోట్ల, 30 లక్షల మంది ఆకలితో అలమటిస్తున్నారు. 280 కోట్ల మంది ప్రజలు ఆరోగ్యకరమైన ఆహారం పొందలేకపోతున్నారు. వీరు ప్రపంచ జనాభాలో 35 శాతంగా ఉన్నారు. తక్కువ ఆదాయ దేశాల్లో 71.5% మంది ప్రజలకు పుష్టికరమైన ఆహారం అందటం లేదు. అధిక ఆదాయ దేశాల్లో వీరి సంఖ్య 6.3 శాతం మాత్రమే. 2024లో గ్లోబల్ హ్యాంగర్ ఇండెక్స్ ప్రకారం 36 దేశాల్లో ఆకలి రేటు తీవ్ర స్థాయిలో ఉంది. పిల్లల మరణాలలో సగం పోషకాహార లోపం కారణంగా ఉంది. ప్రతి సంవత్సరం 90 లక్షల మంది పిల్లలు ఆకలి సంబంధిత కారణాలతో మరణిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది 5 సంవత్సరాల లోపు పిల్లలే.అనేక దేశాల్లో ఆకలి మరణాలు పెరుగుతూ ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి నాలుగు సెకన్లకు ఒకరు ఆకలితో మరణిస్తున్నారు. 2021లో ఆహార సంక్షోభంలో 15.5 కోట్ల మంది చిక్కుకున్నారు. తినటానికి తిండిలేక, ఆకలికి తట్టుకోలేక ప్రతి నిమిషం 11 మంది చనిపోయారు. కరోనా వైరస్ కంటే అత్యంత ప్రమాదకరంగా ఆకలి బాధ ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్నది. 2020లో కరవు పరిస్థితులు ఎదుర్కొన్న వారి సంఖ్య కంటే నేడు ఆరు రెట్లు పెరిగిందని ఆక్స్‌ఫామ్ నివేదిక వెల్లడించింది. కరోనా సంక్షోభం, ఆర్థిక పతనం, ప్రకృతి వైపరీత్యాలు కలిపి 5 లక్షల 20 వేల మందికి పైగా ప్రజల ఆకలి చావులకు కారణమైందని ఆక్స్‌ఫామ్ నివేదిక తెలిపింది. ప్రజలు ఆకలి చావుల బారినపడుతున్నా, ఇదే సమయంలో ప్రపంచ సైనిక వ్యయం 51 బిలియన్ డాలర్లకు పెరిగిందని పేర్కొంది.2022 ఏప్రిల్‌లో ఆక్స్‌ఫామ్ ఫస్ట్ క్రైసిస్, ఆ తర్వాత విపత్తు అనే నివేదికను ప్రచురించింది. కోవిడ్ వల్ల పెరుగుతున్న ప్రపంచ అసమానతల కారణంగా 50 లక్షల మందికి పైగా ప్రజలు తీవ్ర పేదరికంలో కూరుకుపోయారు. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ఆహార ధరలు పెరిగాయి. ఇది ప్రజలపై తీవ్ర ప్రభావం చూపింది. ఇదే సమయంలో 2019 నుండి ప్రపంచంలోని 12 వందల అతిపెద్ద కంపెనీల ఆస్తులు 56% పెరిగాయి.ఆఫ్రికాలోని కొన్ని దేశాలు, ప్రాంతాలు తీవ్రమైన కరువు, ఆకలి సమస్యను ఎదుర్కొంటున్నాయి. కెన్యా, నైజీరియా, ఇథియోపియా, సోమాలియా తదితర ఆఫ్రికా దేశాల అంతటా 40 ఏళ్లలో చూడని అత్యంత ఘోరమైన ఆహార సంక్షోభంలో ఉన్నాయి. కుటుంబాలు ఆహారం కోసం వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వదలలేక వదలి వలసపోతున్నారు. పిల్లలను పాఠశాలలకు పంపకుండా కుటుంబ అవసరాల రీత్యా పనులకు పంపుతున్నారు లేదా భిక్షాటన చేయిస్తున్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాల వలన సంపద కొద్ది మంది వద్ద పోగుపడటం, పేదరికం పెరగటం, సంవత్సరాల తరబడి వర్షాభావ పరిస్థితులు, పంటలు విఫలం కావటం, పశువులు చనిపోవటం, ఆఫ్రికాలో కరువు, ఆహార సమస్య ఆకలి మరణాలకు కారణం అయ్యాయి.ఆఫ్రికాలో 1.4 (100 కోట్ల, 40 లక్షలు) బిలియన్లకు పైగా ప్రజలు ఉన్నారు. వీరిలో 22 కోట్ల, 60 లక్షల మంది ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచంలోని 30 పేద దేశాల్లో 27 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి.ఆఫ్రికాలో అత్యంత పేదరికం, ఆకలితో ప్రభావితమైన దేశాలు సహారాకు దక్షిణాన ఉన్నాయి. ఇక్కడ ప్రతి నలుగురిలో ఒకరు ఆకలితో అలమటిస్తున్నారు. ప్రపంచ ఆహార కార్యక్రమం (డబ్ల్యుఎఫ్‌పి) గుర్తించిన 10 దేశాల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలు ఆహార అభద్రతను ఎదుర్కొంటున్నారు. ఇందులో 5 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. 2022 గ్లోబల్ హ్యాంగర్ ఇండెక్స్ ప్రకారం తీవ్రమైన కరువు ఉన్న 54 దేశాల్లో 37 దేశాలు ఆఫ్రికాలోనే ఉన్నాయి. మధ్య, దక్షిణ ఆఫ్రికాలోని 12 దేశాల్లో 45.5 మిలియన్ల ప్రజలు, తూర్పు ఆఫ్రికాలోని 9 దేశాల్లో 43 6 మిలియన్ల ప్రజలు, పశ్చిమ ఆఫ్రికా, సాహెల్‌లోని 16 దేశాల్లో 30.4 మిలియన్ల ప్రజలు కరవు పరిస్థితుల్లో ఉన్నారు. సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్, చాడ్, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, మడగాస్కర్ దేశాలు ప్రపంచ ఆరోగ్య సర్వే ప్రకారం ఆందోళన కరమైన ఆకలి స్థాయిలో ఉన్నాయి. నైజీరియాలో 24.5 మిలియన్ల మందికి తినటానికి సరిపడా ఆహారం లేదు. కెన్యాలో 5 లక్షల, 20 వేల మంది కరువు వాతపడ్డారు. డిసెంబర్ 2023 నాటికి సోమాలియా కరువు అంచున ఉంది. 80 లక్షల, 30 వేల మంది ఆహార అభద్రత అధ్వాన స్థాయికి చేరింది.పేదరికం, కరువు, ఆహార కొరత వల్ల పోషకాహారం లభించక పిల్లలు అనేక సమస్యలు గురిఅవుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిన కనీస అవసరమైన ఆహారం కూడా ఆఫ్రికాలోని 10 మంది పిల్లల్లో 9 మంది అందటం లేదు. రోజు ఐదుగురిలో ఇద్దరు భోజనానికి దూరంగా ఉన్నారు. వయస్సుకు అనుగుణంగా ఎదుగుదల లేకపోవటంతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు. ఆహార లేమి కారణంగా ప్రతి 3 సెకన్లకు ఒక పిల్ల వాడు, రోజుకి 10 వేల మంది చనిపోతున్నారు. ఆఫ్రికా దేశాలు కరువుకి, ఆకలికి నిలయంగా ఉన్నా, ఆసియాలోనే ఎక్కువ మంది ఆకలితో, పోషకాహార లోపంతో ఉన్నారు. ప్రపంచంలో పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో 64% మంది ఆసియాలోనే ఉన్నారు. ఆసియాలోని 519.6 మిలియన్ల పెద్దలు, పిల్లలు చాలా తక్కువ ఖర్చుతో జీవిస్తున్నారు.వీరు ఆసియా మొత్తం జనాభాలో 12 శాతం. దక్షిణాసియాలో పోషక ఆహార లోపం గ్లోబల్ హ్యాంగర్ ఇండెక్స్ (జిహెచ్‌ఐ) స్కోరు ప్రకారం 30.9% ఉంది. ఇది తీవ్రమైన ఆకలిని సూచిస్తుంది. అత్యధిక మంది పోషకాహార లోపం, ఆకలితో ఉన్నారు. ప్రపంచంలో 15 కోట్ల, 80 లక్షల మంది కుంగిపోయిన పిల్లలు ఉంటే, వీరిలో 8,30,60,000 (55%) మంది ఆసియాలోనే ఉన్నారు. (యూనిసెఫ్, వరల్డ్ బ్యాంకు గ్రూపు 2018). దక్షిణ ఆసియా అంతట తీవ్రమైన రక్తహీనత కారణంగా ప్రసవ సమయంలో ప్రతి రోజు 25 వేల మంది మహిళలు చనిపోతున్నారు. అఫ్ఘానిస్తాన్, గాజాలో (పాలిస్తీనియా) దురాక్రమణ యుద్ధాలకు, ఘర్షణలకు, ఆహార కొరతకు లక్షలాది ప్రజలు చనిపోయారు.ఆకలి సూచిలో భారత దేశం పరిస్థితి దారుణంగా ఉంది. 2022లో 121 దేశాల్లో భారత్ 107 స్థానంలో ఉంది. శ్రీలంక, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌లు భారతదేశం కన్నా మెరుగ్గా ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక సంఖ్య లో కుంగిపోయిన పిల్లలు ఉన్న దేశం భారత్. దేశంలోని మొత్తం పిల్లల్లో 46.8 మిలియన్లు కుంగుబాటుతో బాధ పడుతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కుంగిపోయిన పిల్లల్లో వీరు మూడవ వంతుగా ఉన్నారు. దేశంలో కౌమార దశలో (15-19 సంవత్సరాల వయస్సు) బాలికలలో రక్తహీనత 56% ఉంది. భారత్‌లో చైల్డ్ వేస్టింగ్ రేటు 19.3%తో ప్రపంచంలోనే అత్యంత తీవ్ర సమస్యగా ఉంది. దేశంలో ఆకలి, పోషక ఆహారం లోపం వల్ల ప్రతి రోజు 4,500 మంది పిల్లలు చనిపోతున్నారు. ఆకలితో ప్రతి సంవత్సరం 3 లక్షల మందికి పైగా ప్రజలు మరణిస్తున్నారు. ప్రపంచ దేశాల్లోని పేద, సామాన్య ప్రజలు దేశ సంపదలకు దక్కక పోవటం, భూములు, ఫ్యాక్టరీలపై హక్కులు లేకపోవటం, పాలక ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, సంపద కేంద్రీకరణ, వెనుకబడ్డ దేశాల్లో సామ్రాజ్యవాదుల దోపిడీ, ఆధిపత్య విధానాలు, యుద్ధ ఘర్షణలు, పర్యావరణ కాలుష్యం, ప్రకృతి వైపరీత్యాల వల్ల పేదరికం, ఆకలి మరణాలకు కారణం. పాలకుల విధానాలకు, యుద్ధ ఘర్షణలకు వ్యతిరేకంగా ఆయా దేశాల ప్రజలు ఉద్యమించాలి.



# టీమిండియా ఘన విజయం!




- వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం
- తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్
- 248 పరుగులకే కుప్పకూలిన ఇంగ్లండ్
- ఇంగ్లండ్ వెన్నువిరిచిన జడేజా, పేసర్ హర్షిత్ రాణా
- 38.4 ఓవర్లలో భారత్ సునాయస విజయం
- 6 వికెట్లు కోల్పోయి విజయాన్నందుకున్న టీమిండియా

ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా శుభారంభం చేసింది. నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగిన తొలి వన్డేలో సమష్టిగా రాణించిన భారత్ 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌ను చిత్తు చేసింది. బౌలింగ్‌లో హర్షిత్ రాణా, జడేజా సత్తా చాటగా.. బ్యాటింగ్‌లో శుభ్‌మన్ గిల్, శ్రేయస్ అయ్యర్, అక్షర్ పటేల్ రాణించారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయగా.. మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారత్ 38.4 ఓవర్లలో 6 వికెట్లకు 251 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. శుభ్‌మన్ గిల్(96 బంతుల్లో 14 ఫోర్లతో 87 ), అక్షర్ పటేల్(47 బంతుల్లో 6 ఫోర్లు, సిక్స్‌తో 52 ) శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 59) హాఫ్ సెంచరీలతో రాణించారు. ఇంగ్లండ్ బౌలర్లలో సకీబ్ మహ్మూద్(2/47), ఆదిల్ రషీద్(2/49) రెండేసి వికెట్లు తీయగా.. జోఫ్రా ఆర్చర్, జాకోబ్ బెతెల్ తలో వికెట్ పడగొట్టారు.సూపర్ ఫీల్డింగ్‌తో ఫిల్ సాల్ట్‌ను రనౌట్ చేసిన శ్రేయస్ అయ్యర్.. బ్యాటింగ్‌లో రెండు కీలక వికెట్లు కోల్పోయిన తర్వాత దూకుడుగా ఆడి మ్యాచ్‌ను భారత్‌వైపు మలుపు తిప్పాడు. ఇంగ్లండ్ పేలవ ఫీల్డింగ్ కూడా భారత్‌కు కలిసొచ్చింది. ఈ గెలుపుతో మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో వన్డే ఆదివారం కటక్ వేదికగా జరగనుంది. స్వల్ప లక్ష్యచేధనకు దిగిన భారత్‌కు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఓపెనర్లు యశస్వి జైస్వాల్(15), రోహిత్ శర్మ(2) తీవ్రంగా నిరాశపరిచారు. ఆర్చర్ బౌలింగ్‌లో తీవ్రంగా తడబడ్డ యశస్వి జైస్వాల్.. కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగాడు. ఆ వెంటనే రోహిత్ శర్మ అనవసర షాట్‌తో వికెట్ పారేసుకున్నాడు. దాంతో భారత్ 19 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్ దూకుడుగా ఆడాడు. గిల్ ఆచితూచి ఆడినా.. అయ్యర్ బౌండరీలతో చెలరేగాడు. దాంతో భారత్ పవర్ ప్లేలో 2 వికెట్ల నష్టానికి 71 పరుగులు చేసింది. అనంతరం అదే జోరు కొనసాగించిన అయ్యర్ 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. గిల్ కూడా బ్యాట్ ఝులిపించడంతో భారత్ 14 ఓవర్లలోనే 100 పరుగులు పూర్తి చేసుకుంది. క్రీజులో ప్రమాదకరంగా మారిన ఈ జోడీని జాకోబ్ బెతెల్ విడదీసాడు. అయ్యర్‌ను ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 94 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అయ్యర్ ఔటైనా.. క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శుభ్‌మన్ గిల్ ఆచితూచి ఆడాడు. ఈ క్రమంలో అతను 60 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన షాట్లతో ఇంగ్లండ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 46 బంతుల్లో అతను కూడా హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. భారత్ విజయం లాంఛనమే అన్న పరిస్థితుల్లో అక్షర్ పటేల్‌ను ఆదిల్ రషీద్ క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో నాలుగో వికెట్‌కు నమోదైన 108 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన కేఎల్ రాహుల్(2) తీవ్రంగా నిరాశపరిచాడు. ఆదిల్ రషీద్‌కు రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. సెంచరీ చేయాలనే ఆలోచనతో దూకుడుగా ఆడిన శుభ్‌మన్ గిల్ క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. హార్దిక్ పాండ్యా(9నాటౌట్)తో కలిసి జడేజా(12 నాటౌట్) విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ముందుగా.. రవీంద్ర జడేజా(3/26), అరంగేట్ర పేసర్ హర్షిత్ రాణా(3/53) మూడేసి వికెట్లు తీయడంతో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 47.4 ఓవర్లలో 248 పరుగులకు కుప్పకూలింది. కెప్టెన్ జోస్ బట్లర్(67 బంతుల్లో 4 ఫోర్లతో 52), జాకోబ్ బెతెల్(64 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో హర్షిత్ రాణా, రవీంద్ర జడేజాతో పాటు మహమ్మద్ షమీ, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్ తలో వికెట్ తీసారు. యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్ సంచలన ఫీల్డింగ్‌తో ఇంగ్లండ్ పతనాన్ని శాసించారు. దూకుడు మీదున్న ఓపెనర్లను తమ ఫీల్డింగ్‌తో పెవిలియన్ చేర్చారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లండ్‌కు ఓపెనర్లు ఫిల్ సాల్ట్(26 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లతో 43), బెన్ డకెట్(29 బంతుల్లో 6 ఫోర్లతో 32) అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. విధ్వంసకర బ్యాటింగ్‌తో భారత బౌలర్లపై విరుచుకుపడిన ఈ జోడీ 6 ఓవరల్లోనే 50 పరుగులు చేసింది. ఎడాపెడా బౌండరీలు బాదుతూ వేగంగా పరుగులు చేసింది. క్రీజులో సెట్ అయిన తర్వాత అనవసరం తప్పిదంతో ఫిల్ సాల్ట్ వికెట్ పారేసుకున్నాడు. శ్రేయస్ అయ్యర్ స్టన్నింగ్ ఫీల్డింగ్‌తో రనౌట్‌గా వెనుదిరిగాడు. బౌండరీ లైన్ వద్ద అద్భుతంగా బంతిని ఆపిన అయ్యర్ వేగంగా త్రో వేసి ఫిల్ సాల్ట్‌ను పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 75 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్షిత్ రాణా మరుసటి ఓవర్‌లోనే బెన్ డకెట్..యశస్వి జైస్వాల్ స్టన్నింగ్ క్యాచ్‌కు వెనుదిరిగాడు. ఇదే ఓవర్ చివరి బంతికి హ్యారీ బ్రూక్(0) కీపర్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. దాంతో 2 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ మూడు వికెట్లు కోల్పోయింది. ఆచితూచి ఆడిన జోరూట్‌ను జడేజా వికెట్ల ముందు బోల్తాకొట్టించాడు. ఈ పరిస్థితుల్లో జాకోబ్ బెతెల్‌తో కలిసి జోస్ బట్లర్ జట్టును ఆదుకున్నాడు. ఆచితూచి ఆడిన ఈ జోడీ వీలు చిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. ఈ క్రమంలోనే అతను 58 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. అతన్ని అక్షర్ పటేల్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 59 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. క్రీజులోకి వచ్చిన లివింగ్ స్టోన్(5), బ్రైడన్ కార్స్(10) నిరాశపరిచారు. ఓవైపు వికెట్లు పడుతున్నా మరోవైపు జాకోబ్ బెతెల్ 62 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. అతన్ని జడేజానే ఎల్బీగా పెవిలియన్ చేర్చాడు. ఆదిల్ రషీద్)8)ను జడేజా క్లీన్ బౌల్డ్ చేయగా.. సకీబ్ మహ్మూద్‌ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్ చేర్చి ఇంగ్లండ్ ఇన్నింగ్స్‌కు తెరదించాడు.



## మొకాలి నొప్పి కారణంగా కోహ్లి ఈ మ్యాచ్ ఆడటం లేదు

- ఆరంభంలో కాస్త దూకుడుగా బౌలింగ్ చేయాలి
- టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ

మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా భారత్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఇంగ్లండ్ టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. పిచ్ కండిషన్స్ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్ తెలిపాడు. 'మేం ముందుగా బ్యాటింగ్ చేస్తాం. డ్రెస్సింగ్ రూమ్‌లో వాతావరణం బాగుంది. జోరూట్ జట్టులోకి రీఎంట్రీ ఇచ్చాడు. ఈ వన్డే సిరీస్ కోసం ఆతృతగా ఉన్నాం. టీమ్ మోరల్ బాగుంది. ప్రతీ ఒక్కరు ఉత్సాహంగా ఉన్నారు. మా కోచ్ మెక్‌కల్లమ్ అందర్నీ అలా చూసుకున్నాడు. మేం టాప్ టీమ్‌తో వారికి అనుకూలంగా ఉన్న కండిషన్స్‌లో ఆడుతున్నాం. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు మాకు ఇది కఠినమైన సవాలే. మేం ముగ్గురు పేసర్లతో పాటు ఓ ఎక్స్‌ట్రా స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్‌తో బరిలోకి దిగుతున్నాం.'అని జోస్ బట్లర్ పేర్కొన్నాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము బౌలింగ్ చేయాలనుకున్నామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. 'ఆరంభంలో కాస్త దూకుడుగా బౌలింగ్ చేయాల్సిన అవసరం ఉంది. ఇక్కడి పరిస్థితులను అర్థం చేసుకునేందుకు తగిన సమయం దొరికింది. ఛాంపియన్స్ ట్రోఫీ ముందు ఇది మాకు మంచి అవకాశం. కాస్త గేమ్ టైమ్ దొరకడం ముఖ్యం. మాకు దక్కిన అవకాశాలను సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేస్తాం. యశస్వి జైస్వాల్, హర్షిత్ రాణా ఈ మ్యాచ్‌తో అరంగేట్రం చేస్తున్నారు. దురదృష్టవశాత్తు ఈ మ్యాచ్‌కు విరాట్ కోహ్లి దూరమయ్యాడు. గత రాత్రి అతనికి మొకాలి నొప్పి వచ్చింది. దాంతో ఈ మ్యాచ్ ఆడటం లేదు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. వికెట్ కీపర్‌గా కేఎల్ రాహుల్‌కు అవకాశం ఇచ్చిన టీమిండియా మేనేజ్‌మెంట్.. స్పిన్ ఆల్‌రౌండర్లుగా అక్షర్ పటేల్, రవీంద్ర జడేజాలను తీసుకుంది. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్ యాదవ్ బరిలోకి దిగాడు. దాంతో వరుణ్ చక్రవర్తి బెంచ్‌కే పరిమితమయ్యాడు. కోహ్లి గైర్హాజరీతో యశస్వి జైస్వాల్‌కు తుది జట్టులో చోటు దక్కింది.తుది జట్లు:భారత్: రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వి జైస్వాల్, శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, హర్షిత్ రాణా, కుల్దీప్ యాదవ్, మహమ్మద్ షమీ. ఇంగ్లండ్: బెన్ డకెట్, ఫిలిప్ సాల్ట్, జోరూట్, హ్యారీ బ్రూక్, జోస్ బట్లర్, లియామ్ లివింగ్ స్టోన్, జాకోబ్ బెతెల్, బ్రైడన్ కార్స్, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, సకీబ్ మహ్మూద్.

## విరాట్? కోహ్లి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడతాడా?

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు కీలక ఆటగాళ్ల గాయాలు భారత్‌కు ఆందోళనగా మారాయి. ఇంతకుముందే స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా, ఇప్పుడు కీలక బ్యాటర్ విరాట్ కోహ్లి ఈ జాబితాలో చేరారు. గురువారం నాగ్‌పూర్‌లో మొదలైన భారత్- ఇంగ్లాండ్ మొదటి వన్డేకి కోహ్లి దూరమయ్యాడు. అతడు కుడి మోకాలి నొప్పితో బాధపడుతున్నట్లు కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే కోహ్లి గాయం తీవ్రతపై స్పష్టత లేదు. టీమ్ఇండియా మేనేజ్‌మెంట్ అతడు త్వరగా కోలుకుంటాడని భావిస్తోంది. పాక్ వేదికగా ఫిబ్రవరి 19న ఛాంపియన్స్ ట్రోఫీ మొదలు కానుంది. ప్రస్తుతం భారత్ చివరి దశ సన్నాహాల్లో ఉంది. ఫిబ్రవరి 20 నుంచి దుబాయ్‌లో భారత్ మ్యాచ్‌లు జరుగుతాయి. కోహ్లి మొదటి వన్డే ఆడటం లేదని టాస్ సమయంలో రోహిత్ చెప్పాడు. దురదృష్టవశాత్తూ, నిన్న రాత్రి తలెత్తిన కుడి మోకాలిలో సమస్యతో కోహ్లి ఆడడం లేదని స్పష్టం చేశాడు. బోర్డ్? ఆఫ్? కంట్రోల్? ఫర్? క్రికెట్? ఇన్ ఇండియా-బీసీసీఐ కూడా కోహ్లి అందుబాటులో లేదని ధృవీకరిస్తూ ఓ ప్రకటన విడుదల చేసింది. అంతకు మించి గాయం తీవ్రత, అందుబాటులోకి వచ్చే సమయం గురించి వెల్లడించలేదు. బుధవారం నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తున్నప్పుడు కోహ్లి అసౌకర్యానికి గురైనట్లు సమాచారం. గురువారం మ్యాచ్‌కు ముందు కొన్ని షటిల్ స్ప్రింట్లు చేస్తున్నప్పుడు కోహ్లి కుడి మోకాలికి పెద్ద పట్టీ ఉంది. కోహ్లిని టీమ్ ఫిజియో కమలేష్ జైన్ నిశితంగా పరిశీలిస్తుండటం కనిపించింది. ఇప్పటి వరకు కోహ్లి స్కానింగ్ చేయించుకోలేదు. నేషనల్ క్రికెట్ అకాడమీ-%చీజూ%లో చెక్-అప్ కోసం బెంగళూరుకు వెళ్తాడా లేదా ఫిబ్రవరి 9న కటక్‌లో జరిగే రెండో వన్డేకు అందుబాటులోకి వస్తాడా? అనేది చూడాలి. సిరీస్‌లో చివరి మూడో వన్డే ఫిబ్రవరి 12న అహ్మదాబాద్‌లో జరుగుతుంది.ఛాంపియన్స్ ట్రోఫీకి ఇక కొన్ని వారాలే మిగిలి ఉంది. ఫిబ్రవరి 20న దుబాయ్‌లో బంగ్లాదేశ్‌తో మొదటి మ్యాచ్ ఆడుతుంది. అప్పటిలోగా విరాట్ కోహ్లి కోలుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.'




## ఆస్ట్రేలియాకు బిగ్ షాక్.. ఛాంపియన్స్ ట్రోఫీకి ఆ ఇద్దరు స్టార్ బౌలర్లు దూరం




ఛాంపియన్స్ ట్రోఫీకి మందు ఆస్ట్రేలియా జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆ జట్టును గాయాల బెడద వెంటాడుతోంది.తాజాగా మరో ఇద్దరు స్టార్ బౌలర్లు గాయపడ్డారు. దీంతో ఛాంపియన్స్ ట్రోపీకి వారిద్దరూ దూరమయ్యారు. ఆస్ట్రేలియా కెప్టెన్ కమిన్స్, పేసర్ హేజిల్‌వుడ్ లు ఈ మెగా ట్రోఫీకి దూరమైనట్లు ఐసీసీ ప్రకటించింది.మడమ గాయంతో కమిన్స్, తుంటి సమస్యతో హేజిల్ ఆడటం లేదని స్పష్టం చేసింది. ఇప్పటికే గాయం కారణంగా మిచెల్ మార్ష్ వైదొలగగా.. స్టొయినిస్ రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు ఈ నలుగురు కీలక ప్లేయర్ల స్థానంలో మరో నలుగురిని ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డు ఎంపిక చేయాల్సి ఉంది.కాగా, ఈ నెల 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది.

# ఫిబ్రవరి 6న తెలుగు సినిమా దినోత్సవం

**• ఏటా పండుగలా**

## నిర్వహించాలని ఛాంబర్ నిర్ణయం




తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 6వ తేదీని తెలుగు సినిమా దినోత్సవంగా సెలబ్రేట్ చేయాలని, అలాగే ఛాంబర్ తరఫున ఉత్తమ ప్రదర్శన కనబరిచిన చిత్రాలు, నటీనటులకు అవార్డులు, పద్మ ఇంకా ఇతర అవార్డులు పొందిన వారందరినీ సన్మానించాలనేలా కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6ను తెలుగు సినిమా పుట్టిన రోజుగా ఇకపై గ్రాండ్‌గా సెలబ్రేట్ చేయనున్నట్లుగా తెలుపుతూ.. ఆ రోజున ప్రతి నటీనటుడి ఇంటిపైన, అలాగే రాష్ట్రంలోని థియేటర్లపైనా జెండా ఎగురవేయాలని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ పేర్కొంది. ఈ మేరకు తెలుగు సినిమా పుట్టినరోజుకు సంబంధించిన జెండా రూపకల్పన బాధ్యతను సీనియర్ సినీ రచయిత పరిచూరి గోపాలకృష్ణకు అప్పగించినట్లు ఫిల్మ్ ఛాంబర్ తెలిపింది. గురువారం తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రముఖులు పాల్గొని.. ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ ఏడాది సింపుల్‌గా ప్రారంభించి, ప్రతి ఏడాది ఘనంగా చేయదలిచాము. తెలుగు సినిమా పుట్టుకను రాబోయే తరాలకు కూడా గుర్తుండేలా చేయాలన్నదే మా ప్రయత్నం. తెలుగు సినిమా చరిత్ర రాబోయే తరాలకు తెలియాలనే తెలుగు సినిమా దినోత్సవం జరపుతున్నాము. వచ్చే ఏడాది నుంచి గ్రాండ్‌గా సెలెబ్రేట్ చేయటంతో పాటు.. ఆ ఏడాది ప్రతిభావంతులకు, పద్మ అవార్డ్ గ్రహీతలను సన్మానించే పరిశీలన చేస్తున్నాము. గద్దర్ అవార్డ్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ప్రొ యాక్టివ్‌గా ఉంది. సినిమా ఇండస్ట్రీ గురించి, వ్యక్తుల గురించి తక్కువ చేసి మాట్లాడే వారిని ఎప్పటికప్పుడు ఛాంబర్ కట్టడి చేస్తూనే ఉంది. వివాదాస్పద కామెంట్స్ చేసే వారు తామెంటో కూడా చూసుకోవాలని సూచించారు. 'భక్త ప్రహ్లాద' విడుదలైన ఫిబ్రవరి 6 తెలుగు సినిమా పుట్టిన రోజు. తమిళ వాళ్లు మాది అని చెప్పుకునే 'కాళిదాసు' మన తెలుగు సినిమానే. హిందీ తొలి సినిమా 'ఆలం ఆరా', తెలుగు వారి 'భక్త ప్రహ్లాద', తమిళ వారి 'కాళిదాసు' ఇలా అన్నీ సినిమాల్లో ఎల్ వి ప్రసాద్ యాక్ట్ చేశారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ ఇండస్ట్రీకి రెండు కళ్లలా తెలుగు సినిమా పరిశ్రమలో చరిత్ర సృష్టించారు. సినిమా వారంతా గర్వపడే రోజు ఇదని పేర్కొన్నారు. ఫిబ్రవరి 6ను ప్రతి ఏడాది తెలుగు సినిమా దినోత్సవంగా గ్రాండ్‌గా జరపనున్నాం. 1973లో నన్ను అట్లూరి పూర్ణచంద్రరావు పరిచయం చేశారు. వారు సినిమా రిప్రజంటేటివ్‌గా కెరీర్ ప్రారంభించి నిర్మాతగా మారి ఎన్నో గొప్ప సినిమాలు చేశారు. ఎందరో మహానుభావులు అందరికీ వందనాలు అని నటుడు మురళీమోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో పరుచూరి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అందరూ దయతో ఉండండి

**• రష్మిక ఇంట్రెస్టింగ్ పోస్ట్**

ఎప్పుడూ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే రష్మిక తాజాగా పెట్టిన పోస్ట్ వైరల్‌గా మారింది. తన సినిమా విశేషాలు పంచుకునే ఆమె తాజాగా దయగా ఉండండి అంటూ పోస్ట్ పెట్టారు. 'ఈ రోజుల్లో అందరిలో దయ తగ్గిపోతోంది. నేను మాత్రం అందరినీ ఒకేలా చూస్తాను. మీరంతా కూడా అలానే ఉండండి. ఒకరిపై ఒకరు దయతో ఉండండి' అని రాసుకొచ్చారు. తాను ధరించిన టీ షర్ట్ మీద కూడా దయ అనే రాసి ఉంది. దీంతో ఈ పోస్ట్‌పై నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు. తాజాగా రష్మిక, విజయ్ దేవరకొండ జిమ్‌లో కలిసి కనిపించిన వీడియో వైరలైన విషయం తెలిసిందే. అయితే, జిమ్‌లో నుంచి బయటకు వచ్చిన విజయ్ కారులో కూర్చోగా.. రష్మిక కాలికి ఉన్న గాయం కారణంగా ఇబ్బందిపడుతూ కారు ఎక్కారు. ఈ వీడియోపై కొందరు విజయ్‌ను విమర్శిస్తున్నారు. రష్మికకు సాయం చేయొచ్చు కదా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. రష్మిక పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం రష్మిక నటించిన ఛావా విడుదలకు సిద్ధమైంది. ఛత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవితా ధారంగా రూపొందుతున్న చిత్రమే 'ఛావా'. శంభాజీ మహరాజ్‌గా విక్కీ కౌశల్, ఆయన భార్య పాత్రలో రష్మిక నటించారు. ఫిబ్రవరి 14న సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. దీనితో పాటు సల్మాన్ ఖాన్ సరసన 'సికందర్'లో నటిస్తున్నారు. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో ఇది రానుంది. అలాగే వీటితో పాటు 'థామ', 'కుబేర', 'ది గర్ల్‌ఫ్రెండ్', 'రెయిన్ బో' చిత్రాలతోనూ రష్మిక బిజీగా ఉన్నారు.

## లవ్‌యాపా అంటూ వస్తోన్న

# ఖుషీ కపూర్

'లవ్‌యాపా' అంటూ యూత్‌ఫుల్ లవ్‌స్టోరీతో పలకరించనున్నారు ఖుషీ కపూర్. ఆమె ప్రధానపాత్రలో నటించిన ఈ చిత్రం ఫిబ్రవరి 7న విడుదల కానుంది. తాజాగా ఈ చిత్రబృందానికి విషెస్ చెప్పిన జాన్వీకపూర్ తన చెల్లి ఖుషీని చూస్తుంటే గర్వంగా ఉందన్నారు. 'ఎంత కష్టమైనప్పటికీ నీకు నచ్చిన దాన్ని చాలా నిజాయితీగా, శ్రద్ధగా చేస్తున్నందుకు నిన్ను చూస్తుంటే ఎంతో గర్వంగా ఉంది ఖుషీ. వినోదం, హాస్యంతో పాటు ఎమోషనల్ సన్నివేశాలతో కూడిన ఈ రొమాంటిక్ కామెడీ చిత్రం 7 నుంచి అన్ని థియేటర్‌లలో సందడి చేస్తుంది. నేను ఈ సినిమా చూసి కచ్చితంగా భావోద్వేగానికి గురవుతాను. ఎందుకంటే ఎమోషనల్ సీన్స్‌లలో నా ఖుషీ ఏడవడం బిగ్‌స్క్రీన్‌పై చూసినప్పుడు తట్టుకోలేను' అని రాసుకొచ్చారు. 'లవ్‌యాపా' స్పెషల్ టీ షర్ట్ వేసుకున్న జాన్వీ.. తన సినిమాల విడుదల తేదీలలో ఖుషీని కూడా తన ఫొటో ఉన్న టీ షర్ట్ ధరించాలని కోరారు. 2023లో 'ది ఆర్చిస్'తో హీరోయిన్‌గా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చారు ఖుషీ కపూర్ . ఆ చిత్రంతో ప్రశంసలు అందుకున్నారు. ఇప్పుడు 'లవ్‌యాపా' అంటూ పలకరించేందుకు సిద్ధమయ్యారు. ప్రదీప్ రంగనాథన్ స్వీయ దర్శకత్వంలో తమిళంలో సూపర్‌హిట్ అందుకున్న చిత్రం 'లవ్ టుడే' . నేటితరం యువతీ యువకుల ప్రేమకథతో దీనిని రూపొందించారు. ఇప్పుడిదే చిత్రానికి రీమేక్‌గా 'లవ్‌యాపా' సిద్ధమైంది. అద్వైత్ చందన్ దర్శకత్వం వహించారు. ప్రదీప్ రంగనాథన్ నిర్మాతగా వ్యవహరించారు.





# సాయిపల్లవి న్యాయం చేయగలదనే నమ్మకం

**• అందుకే తండేల్‌లో ఆమెను ఎంపిక చేశా: అల్లు అరవింద్**

నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా చందూ మొండేటి తెరకెక్కిస్తున్న చిత్రం 'తండేల్' ఫిబ్రవరి 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇప్పటికే రిలీజైన ట్రైలర్ కు మంచి స్పందన లభిస్తోంది. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరిచిన 'బుజ్జి తల్లి, శివ శక్తి, హైలెస్సో హైలెస్సా' పాటలు మ్యూజిక్ చార్టులలో టాప్ ప్లేస్‌లో, అలాగే యూట్యూబ్‌లో ట్రెండింగ్‌లో నిలిచాయి. ఈ నేపథ్యంలో నిర్మాత అల్లు అరవింద్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో అల్లు అరవింద్ మాట్లాడుతూ..'ఈ చిత్రంలో సాయి పల్లవి ఎంపిక నా నిర్ణయమే. ఇది కమర్షియల్ నిర్ణయమని చెప్పాలి. ఈ పాత్ర కోసం నేను ముంబయి వెళ్లి ఎవరినీ తీసుకురాలేదు. ముంబయి నుంచి వచ్చిన వైట్ స్కిన్ అమ్మాయిలు ఈ పాత్రకు జీవం తీసుకురాలేరనిపించింది. ఇది ఎన్నో భావోద్వేగాలతో కూడిన పాత్ర. ప్రేక్షకులకు చిరకాలం గుర్తుండిపోతుంది. ఇలాంటి గొప్ప పాత్రను నిజాయతీగా చేయాలి. సాయిపల్లవి అయితే వందశాతం న్యాయం చేయగలదని నాకు అనిపించింది. ఆమె అసాధారణమైన నటి. అందుకే ఆమెను ఎంపిక చేశాం. మేము అనుకున్నట్లుగానే సాయిపల్లవి వందశాతం న్యాయం చేసింది' అన్నారు. ఇటీవల సాయిపల్లవికి విశ్రాంతి కావాలని వైద్యులు సూచించారు. ఆమె అనారోగ్యానికి గురయ్యారని దర్శకుడు చందు మొండేటి ముంబయిలో జరిగిన 'తండేల్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో చెప్పాడు. అందుకే ఆమె ఈవెంట్‌కి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన మాట్లాడుతూ 'సాయిపల్లవి కొన్ని రోజుల నుంచి జ్వరం, జలుబుతో బాధ పడుతున్నారు. అయినా సినిమాకు సంబంధించిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతో ఆమె మరింత నీరసించారు. వైద్యులు ఆమెకు కనీసం రెండు రోజులు బెడ్ రెస్ట్ అవసరమని సూచించారు. అందుకే ఆమె ముంబయి వేదికగా జరిగిన ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొనలేకపోయారు' అని అన్నారు. కాగా, ఇప్పుడు ఆమె పూర్తిగా కోలుకొని తండేల్ ప్రమోషన్స్ లో జోరుగా పాల్గొంటున్నారు.

## బలగం వేణు..ఎల్లమ్మకు

# సర్వం సిద్ధం

బలగం సినిమాతో దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గి ÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.



# మాలీవుడ్‌లోనూ ఒత్తిడి షరా మామూలే

**- మలయాళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్**

ఈ మధ్యకాలంలో స్టార్ హీరోలు టాలీవుడ్ సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి మంచి గుర్తింపు సంపాదించు కుంటున్నారు. ఇందులో మలయళ స్టార్ హీరో పృథ్వీరాజ్ సుకుమారన్ ఒకరు. 'సలార్' మూవీలో ప్రభాస్‌తో సమానంగా నటించి తెలుగులో తిరుగులేని పాపులారిటి దక్కించుకున్నాడు. తాజాగా స్వీయ దర్శకత్వంలో 'లూసిఫర్2: ఎంపురాన్' మూవీలో నటిస్తున్నాడు పృథ్వీరాజ్. ఇందులో మోహన్‌లాల్ కథానాయకుడిగా నటించాడు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. కాగా ఈ సినిమా కోసం ప్రమోషన్ భారీగానే చెస్తున్నారు మూవీ టీం. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న పృథ్వీరాజ్ సుకుమారన్ మలయాళ ఇండస్ట్రీలో ఒత్తిడి గురించి వైరల్ కామెంట్స్ చేశాడు.. చాలా వరకు మిగతా ఇండస్ట్రీలలో ఉన్నంతగా ఓతిడి మాలీవుడ్ లో ఉండదు అంటారు నిజమా? అని ప్రశ్నించడంతో పృథ్వీరాజ్ స్పందిస్తూ.. ' మిగతా ఇండస్ట్రీల లాగే మలయాళంలో కూడా సినిమాకి లాభాలు రావడానికి చాలా ఒత్తిడి ఉంటుంది. అంత ఒత్తిడిలో కూడా మాలీవుడ్ గొప్ప సినిమాలు అందిస్తోంది. కానీ మంచి కథలు కాకపోతే ఫ్లాప్ అవ్వడం కాయం అని ప్రేక్షకులు ఇప్పటికే ఎన్నోసార్లు నిరూపించారు. ఈ విషయంలో వాళ్లకు కృతజ్ఞతలు చెప్పాలి. ఎందుకంటే ఈ కారణంగా గత కొంత కాలంగా నటీనటులు ఎవరు? దర్శకుడు ఎవరు? అనే దానితో సంబంధం లేకుండా మంచి సినిమాలు భారీ కలెక్షన్లను సొంతం చేసుకుంటున్నాయి. మేము విజయం సాధించాం అనడానికి ఇదే నిదర్శనం. కథ బాగుంటే హీరో ఎవరనేదానితో సంబంధం లేకుండా మూవీ హిట్ అవుతాయి. అందుకే మంచి కథను ఎంచుకుంటే ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఉన్నాం. మన పనికి మనం కట్టుబడి ఉంటే తర్వాత ఫలితాన్ని ప్రేక్షకులే అందిస్తారు' అని పృథ్వీరాజ్ సుకుమారన్ తెలిపాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656